


12వ పేజీలో..


## శ్రీస్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 06, అక్టోబర్ 2025 | 16 పేజీలు


# సమాచార హక్కు చట్టానికి.. తూట్లు!

**భువనగిరి, ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను అందించాలనే మహోన్నత ఉద్దేశ్యంతో 2005లో అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం రెండు దశాబ్దాలు దాటిన నేటి రోజుల్లో తన ఉద్దేశ్యాన్ని నెరవేర్చడంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ప్రధానంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది.

వంకలతో కాలయాపన ...దరఖాస్తుదారుల్లో నిరాశ

జిల్లాలో పలు కార్యాలయాల్లో సమాచారం కోరిన పౌరులు నెలలు గడిచినా సమాధానం రాక విసిగిపోతున్నారు. వివిధ విభాగాల్లో అనేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. చాలా చోట్ల ఫైల్ పరిశీలనలో ఉంద ని, అధికారి సెలవులో ఉన్నారన్న కుంటి సాకులతో కాలయాపన కొనసాగుతోంది. కమిషన్ నియమాల ప్రకారం 30 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలి,




లేకపోతే జరిమానా విధించాలి. కానీ జిల్లాలో జరిమానా విధింపు రికార్డులు శూన్యంగా ఉన్నాయి. అంటే, అధికారులు చట్టాన్ని కేవలం పత్రాల పరిమితిలో ఉంచి ప్రజలకు దూరంగా ఉంచుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**అడ్డుగోడలుగా మారుతున్న అధికారులు...**

సమాచార హక్కు చట్టం

2 లో..

- వంకలతో కాలయాపన
- సవా లక్ష కొర్రీలతో దరఖాస్తుల తిరస్కరణ
- అడ్డుగోడలుగా మారుతున్న అధికారులు
- నీరు గారుతున్న నిబంధనలు
- చేజారుతున్న స.హ చట్టం లక్ష్యాలు
- రాష్ట్రస్థాయిలోని కమిషన్ ఆశ్రయిస్తున్న బాధితులు
- బోర్డుల ఏర్పాట్లలోనే తీవ్ర నిర్లక్ష్యం
- కమిషనర్ల పర్యటనతోనైనా అధికారుల నిర్లక్ష్య ధోరణిలో మార్పు వచ్చేనా
- పారదర్శకతను మింగేస్తున్న అధికారుల నిర్లక్ష్యం



2 లో..

# సాగని సంతకాల సేకరణ

- పార్టీ నేతలపై అధిష్టానం సీరియస్
- ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సంతకాల సేకరణ
- నత్త నడకన సాగుతున్నందున వేగవంతం చేయాలని ఆదేశాలు
- పార్టీ నేతలు నిర్లక్ష్యం వీడాలి
- ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించాలి
- అక్టోబర్ 15 నాటికి సంతకాలు సేకరించి ఏఐసీసీకి పంపాలి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో, పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఓటు ఒక వజ్రాయుధం లాంటిది. సక్రమమైన మార్గంలో ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే సమర్ధవంతమైన నాయకులు, ప్రభుత్వాలు ఏర్పడతాయి. తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయి. అభివృద్ధి ఆగకుండా ముందుకు సాగుతుంది. తద్వారా దేశ అభివృద్ధి జరుగుతుంది. ఓటు వినియోగంలో నిర్లక్ష్యం చేసిన, తప్పుడు మార్గాలను అవలంబించిన అసమర్ధ నాయకులు ఎన్నికవుతారు. సుస్థిరమైన ప్రభుత్వాలు

# పరవళ్లు తొక్కుతున్న.. మూసీ

వివరాలు 2 లో..

## స్తంభించిన రాకపోకలు

**బీబీనగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుద్రవెల్లి జూలూరు మధ్యగల మూసి ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి మూసి పరవళ్ళు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో బీబీనగర్ పోచంపల్లి మండలాల మధ్య ఈ మార్గం గుండా రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. పోచంపల్లి వెళ్లాల్సిన ప్రయాణికులు బట్టు గూడెం, పెద్ద రావులపల్లి గ్రామాల నుండి దూరమైనప్పటికిని తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొన్నది. వర్షాలు కురిసిన ప్రతిసారి ఈ పరిస్థితి నెలకొంటూనే ఉన్నది.



## సమాచార హక్కు చట్టానికి తూట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి వివరాలు బోర్డు రూపంలో స్పష్టంగా చూపించాలి. కానీ కొన్ని తహసీల్దార్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మైనింగ్ శాఖ, విద్యా వనరుల కేంద్రాలు వంటి పలు విభాగాల్లో బోర్డులు లేకపోవడం, లేదా పాత పేర్లతో ఉండడం సర్వసాధారణంగా మారింది.కొన్ని కార్యాల యాల్లో బదిలీ అయిన అధికారుల పేర్లతోనే బోర్డులు కొనసాగుతుండగా, కొన్ని చోట్ల బోర్డులే కనిపించడంలేదు. దీని వల్ల ప్రజలు ఎవరికి దరఖాస్తు ఇవ్వాలోతెలియకఅయోమయానికి గురవుతున్నారు

**నీరుగారుతున్న నిబంధనలు చేజారుతున్న చట్ట లక్ష్యాలు...**

ఆర్టిఐ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం పారదర్శకత. కానీ ఈ చట్టం అమలులో ఉన్న లోపాలు, నిబంధనల ఉల్లంఘనతో ప్రజా విశ్వాసం నీరుగారుతోంది. ప్రధానంగా ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయ వనరులను సమకూర్చే విభాగాల్లో మైనింగ్ శాఖ కీల్నక. ప్రభుత్వ ఆదాయానికి కొంతమంది అక్రమార్కులు గండి కొడుతున్న చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలపై సాహసం చేసి కొంతమంది అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు కార్యాలయం నుంచి కదలడం లేదని బలమైన ఆరోపణలు వినిపిస్తు న్నాయి. దీంతో నిబంధనలను విస్మరించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై ఎటువంటి చర్యలు తీసుకు న్నారు వారి నుంచి ఏ రోజు ఎంత జరిమానా వసూలు చేశారో వసూలు చేసిన జరిమానా నిధులు ప్రభుత్వ ఖజానాలో ఎప్పుడు జమ చేశారో వంటి వివరాలను ఇవ్వాలని కొంతమంది సహ చట్టం కింద దరఖాస్తులు చేస్తే నిర్నిత గడువు ముగిసే వరకు కూడా ఎటువంటి సమా చారం ఇవ్వకుండా కుంటి సాకులు చెబుతుం డడంతో విసిగి వేసారి రాష్ట్రస్థాయిలోని సమా చార హక్కు చట్టం రాష్ట్ర కమిషన్ను ఆశ్రయిం చాల్సిన దుస్థితి యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొన్నదన్న విమర్శలు సైతం లేకపోలేదు. ఇదే పరిస్థితి కాలుష్య నియంత్రణ మండలి లో సైతం నెలకొన్నదన్న ఆరోపణ లేకపోలేదు.

**కమిషన్ ఆశ్రయిస్తున్న బాధితులు...**

అధికారుల నిరక్ష్యంల్ల కారణంగా బాధితులు నేరుగా రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. న్యాయపరమైన పోరాటం నెలల తరబడి సాగుతుంది. కొందరు బాధితులు సమాచార హక్కు కోసం దరఖాస్తు చేసుకొని మూడు నెలలకుపైగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం భూ సమస్యల పరిష్కారం కోసం కావాల్సిన సర్టిపై కాపీల కోసం రెవిన్యూ అధికారులకు సమాచారం హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే నెలల తరబడి తిప్పుకుంటున్నరే తప్ప సమస్యలు మాత్రం పరిష్కారం నోచుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.కమిషన్ అధికారులు కూడా సిబ్బంది కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో కేవలం మూడు కమిషనర్లు మాత్రమే 2 లక్షల కేసులను పరిశీలిస్తున్నారు.

**ఆస్తి వివరాలు దాచిపెట్టే ప్రయత్నం..**

ఆర్టిఐ చట్టం ప్రకారం ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు తమ ఆస్తి వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలి. కానీ ఈ సమాచారం ప్రజలకు ఇవ్వడంలో అనేక శాఖలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయి.కేంద్ర సమాచార కమిషన్ ఇప్పటికే స్పష్టంగా తెలిపింది. ఆస్తి వివరాలు ప్రజా సమాచారంలో భాగం కాబట్టి, ఇవ్వాల్సిందే. అయినప్పటికీ, అధికారులు వ్యక్తిగత సమాచారం పేరుతో దాచిపెడుతున్నారు. కాగా కొన్ని ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే అధికారులు మాత్రం మీరు కోరిన సమాచారం వ్యక్తిగత సమాచారం అంటూ దరఖాస్తులను తిరస్కరణకు గురి చేసిన సంఘటనలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేకమున్నాయి.

**బోర్డుల ఏర్పాట్లలో నిర్లక్ష్యం..**

యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టిఐ బోర్డులు లేకపోవడం గమనార్హం. కాగా సమాచారం అక్కు చట్టం బోర్డులను కొన్ని ప్రభుత్వ కార్యాలయా ల్లో ఏర్పాటు చేసినప్పటికీ వాటిపై సంబంధిత అధికారుల వివరాలను మొబైల్ నెంబర్లను స్పష్టంగా పేర్కొనకుండా మొక్కుబడిగా ఏర్పాటు చేసిన దాఖలాల సైతం లేకపోలేదు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని రాజాపేట, పోచంపల్లి, బీబీనగర్ ,గుండాల, మోటకొండూర్ రామన్నపేట, యాదగిరిగుట్ట ,ఆలేరు, ఆత్మకూరు ,చౌటుప్పల్ తదితర మండలాల్లో కొన్ని ప్రభుత్వ కార్యాలయా ల్లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం బోర్డులో అధికారుల వివరాలను స్పష్టంగా పేర్కొనడంలో నిరక్ష్యంల్ల చూపుతున్నారన్న ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి.

**ప్రజల స్పందన..**

గత కొన్నేళ్లలో సమాచారం కోసం పోరాటం చేస్తున్న పౌర సంఘాలు ఈ నిరక్ష్యంల్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.సమాచార హక్కు చట్టం కేవలం పుస్తకాల్లోనే మిగిలిపోయిందని యాదాద్రి జిల్లా పౌర హక్కుల వేదికకు సంబంధించిన పలువురు ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మార్పు వస్తుందా?**

నేడు సమాచార హక్కు చట్టం కమిషనర్ యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ కమిషనర్ల బృందం ఈ విభాగాల లోపాలను గమనించి, అధికారుల నిరక్ష్య ధోరణిపై చర్యలు తీసుకుంటారా? లేదా చట్టం మరోసారి బలహీనమవుతుందా? అన్నది ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశమైంది.

**కొసమెరుపు...**

సెక్షన్ (8) (1) (జె) లోనిప్రజాప్రయోజనంఅనే నిబంధనను ఆసరాగా చేసుకొని చాలామంది అధికారులు దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. వాస్తవంగా దరఖాస్తుదారునికి ఐదు రోజుల్లోపు ఇవ్వాల్సిన సమాచారం అందుబాటులో ఉన్నప్పటికీ గడువు ముగిసిన తర్వాత సెక్షన్ 8 కింద ప్రజా ప్రయోజనం కింద మీరు అడిగిన సమాధానం ఇవ్వలేకపోతున్నామని తిరస్కరణకు గురి చేస్తున్న సంఘటనలను అనేకం ఉన్నాయి. వాస్తవంగా సెక్షన్ 8 కింద ఏ అంశాలు ఉన్నాయో వాటిని క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సెక్షన్ ను ఆసరాగ చేసుకుని మైనింగ్ ,పొల్యూషన్ శాఖ అధికారులు సమాచార హక్కు చట్టం కింద కోరిన వివరాలు ఇవ్వకుండా అనేకమంది దరఖాస్తులను తిరస్కరణకు పెద్దపీట వేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**అమల్లో లోపాలు..**

దరఖాస్తు రుసుం నగదు రూపంలో కూడా చెల్లించడానికిస.హ.చట్టం అవకాశం కల్పిస్తున్నా దరఖాస్తు తిరస్కరణతోచట్టాన్ని చట్టుబండలు చేస్తున్నారు.అధికారులు తాము ఇవ్వదలచుకున్న సమాచారాన్నేఇస్తున్నారు. స్పష్టంగా అడిగినా కోరిన సమాచారాన్నిఇవ్వడం లేదు. అడిగిన సమాచారంతో పాటు ఆ సమాచారం సకాలంలోపొందే హక్కు సమాచార హక్కు చట్టం కల్పించింది.దరఖాస్తు చేయడంలో లోపాలను, అస్పష్టతను ఆసరాగాతీసుకుని అధికారులు నెలల తరబడి తిప్పించుకుం టున్నారు. పూర్తిస్థాయిలో దరఖాస్తునింపలేదని, సరైన సమాచారం అందులో పేర్కొనలేదని దరఖాస్తులను ముందుగానే తిరస్కరిస్తున్నారు. సమాచారం ఇవ్వడం ఇష్టంలేని అధికారులు కమిషన్‌ముందు కూడా డొంక తిరుగుడు సమాధానాలతో సహనపరీక్ష పెడుతున్నారు. సమాచారం ఇస్తామనివిచారణ సమయంలో అంగీకరించి తర్వామొండికేస్తున్నారు.అప్పీల్ చేస్తే షోకాజ్ నోటీసులిచ్చి రెండోసారి దరఖాస్తుచేసుకోవాలని సూచిస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు

---


## సాగని సంతకాల సేకరణ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏర్పడవు. దీంతో అస్థిరత ఏర్పడుతుంది. అభివృద్ధి ముందుకు సాగదు. ఈ నేపథ్యంలో ఓటును సక్రమమైన మార్గంలో వినియోగించుకోవాలి. ప్రపంచంలో రెండు తరహా ప్రభుత్వాలు ఉన్నాయి. మొదటిది అధ్యక్ష తరహా ప్రభుత్వం. తక్కువ జనాభా ఉన్న దేశాల్లో ఈ విధానము అమలు జరుగుతుంది. రెండవది పార్లమెంటరీ తరహా ప్రభుత్వము. అధిక జనాభా ఉన్న దేశాల్లో ఈ విధానము అమలు చేస్తారు. భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానము స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి, రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజాస్వామ్య విధానంలో అత్యంత జాగ్రత్తతో వినియోగించుకోవాలి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యత ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఓటు చోరీకి గురు కావద్దని ఉద్దేశంతో అ ఖిల భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ఉద్యమం చేపట్టింది. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సంతకాల సేకరణ ప్రారంభించింది. ప్రస్తుతము దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమం కొనసాగుతుంది. ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ఉద్యమం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 15న సంతకాల సేకరణ ప్రారంభం కావలసి ఉండగా పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లాల కాంగ్రెస్ కమిటీల సభ్యులు, వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అంతగా దృష్టి సారించకపోవడంతో సంతకాల సేకరణ నత్త నడకన సాగుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం పై అసంతృప్తిని వ్యక్తం చేసింది. సంతకాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించింది. సాకులు చెప్పి కాలయాపన చేయవద్దని నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వాల్లో చలనం వచ్చింది. సంతకాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆలోచనకు వచ్చారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈనెల 15 లోపు సంతకాల సేకరణ పూర్తి చేసి అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి పంపాలని ఆదేశించారు. ఈ నెల 4న పార్టీ నేతలతో మీనాక్షి నటరాజన్ ఆన్లైన్ సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సంతకాల సేకరణ ప్రారంభించేందుకు పార్టీ శ్రేణులంతా సమాయత్తమవుతున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డిసిసి అధ్యక్షులు, ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, అనుబంధ సంఘాల చైర్మన్లు, పార్టీ జిల్లా ఇన్చార్జిలతో వేరువేరుగా ఆన్లైన్ సమావేశాలు నిర్వహించి ఈనెల 15 లోపు సంతకాల సేకరణ ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. ఇక క్షేత్రస్థాయిలో సంతకాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. ఇక ఆలస్యం జరగకుండా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 మండలాలు ఉన్నాయి. 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఐదు మున్సిపాలిటీలు, నల్లగొండ జిల్లాలో 33 మండలాలు 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. అన్నిచోట్ల ఇక ఓట్ల చోరీకి సంబంధించి నిర్వహించే ఉద్యమాన్ని విజయవంతం చేసేందుకు గాను కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ముమ్మరం చేయనున్నారు. పార్టీ అధిష్టానం సీరియస్ గా హెచ్చరించడంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం, పార్టీ శ్రేణుల్లో చలనం వచ్చింది. ప్రతి కాంగ్రెస్ నాయకుడు వారికి ఓటు హక్కు ఉన్న పోలింగ్ బూత్ పరిధిలో సంతకాల సేకరణ చేయాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. ప్రతి గ్రామంలో 100 సంతకాలకు తగ్గకుండా సంతకాల సేకరణ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో 100 సంతకాలకు తగ్గకుండా సంతకాల సేకరణ చేసేందుకు మండల, గ్రామ శాఖల కాంగ్రెస్ నాయకత్వం ప్రక్రియ ప్రారంభానికి శ్రీకారం చుడుతుంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈనెల తొమ్మిదిన నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఎన్నికలు జరిగే సమయంలో కాంగ్రెస్ చేపట్టే సంతకాల సేకరణ కూడా ఉపయోగపడుతుంది. గ్రామాల్లో స్థానిక ఎన్నికల హడావుడి ఆరంభమైన తరుణంలో ఈ సంతకాల సేకరణ లబ్ధి చేకూరుస్తుందని పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఓట్లు చోరీకి గురవుతున్న విషయాన్ని ఓటర్లకు స్పష్టంగా తెలియపరిచి ప్రయోజనం పొందవచ్చు అంటున్నారు. ఏ ప్రాంతంలో ఓట్ల చోరీ జరుగుతుంది, కారణాలేంటి తదితర అంశాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించనున్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను కూడా తెలియజేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి 6 గ్యారంటీలు అమలు చేస్తూ ముందుకు సాగుతుంది. ఖర్చు విషయంలో వెనకాడకుండా పథకాల అమలుకు చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో ఓట్లు కూడా చోరీకి గురి కాకుండా కాంగ్రెస్ కు ప్రయోజనం కలిగే విధంగా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉన్నందున సంతకాల సేకరణ తప్పనిసరిగా విజయవంతం చేయాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. మరో 10 రోజులు సమయం ఉండటంతో ఇక సంతకాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారు.

---

# మళ్లీ పరవళ్ళు తొక్కుతున్న మూసి



గతంలో మక్త అనంతరం, బట్టుగూడెం గ్రామాల వద్ద గల మూసి వంతెనల పై నుండి వరద ఉధృతంగా ప్రవహించడంతో తరచుగా ఇదే పరిస్థితి ఏర్పడేది. మక్త అనంతారం, బట్టుగూడెం మూసి వంతెనలపై ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయడంతో ఆ గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అయ్యాయి. బీబీనగర్ భూదాన్ పోచంపల్లి మధ్య పెద్ద ఎత్తున నిత్యం రాకపోకలు సాగే ఈ మార్గంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు కోసం పనులు చేపట్టినప్పటికిని అవి అర్ధాంతరంగా ఆగిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## రసాయన వ్యర్థాలు తిని.. నాలుగు గొర్రెల మృతి,

మరికొన్నిటికి అస్వస్థత



**చిట్యాల రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామ శివారులో రసాయన వ్యర్థాలు తినడంతో నాలుగు గొర్రెలు మృతి చెందగా, మరికొన్ని గొర్రెలు అస్వస్థతకు గురైన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాలిలావున్నాయి. పిట్టంపల్లి గ్రామానికి సమీపంలోని నారగుటక్క భూభాగంలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఓ రసాయన పరిశ్రమకు చెందిన రసాయన వ్యర్థాల సంచులను వదిలి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ సంచుల్లోని రసాయన వ్యర్థాలను ఆ



ప్రాంతంలో మేపుతున్న జీవాల పెంపకందారుడు మెట్టు లింగయ్యకు చెందిన గొర్రెలు తినడంతో శనివారం మూడు గొర్రెలు, ఆదివారం మరో గొర్రె మృతి చెందడంతో పాటు పదుల సంఖ్యలో ఉన్న ఇతర గొర్రెలు కూడా అస్వస్థతకు గురయ్యాయి. సమాచారం అందుకున్న పశువైద్య సిబ్బంది అక్కడికి చేరుకుని బాధిత గొర్రెలకు చికిత్స అందజేశారు.బాధ్యులను గుర్తించి..కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్గ్రామానికి చుట్టుపక్కల ఉన్న పలు రసాయన పరిశ్రమల నుండి వ్యర్థాలను సంచుల్లో తీసుకువచ్చి గత కొంత కాలంగా గుర్తుతెలియని వ్యక్తులు ఈ ప్రాంతంలో పడేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల పశువులే కాకుండా భూగర్భజలాలు, పంటలపైనా ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రసాయన వ్యర్థాలను ఎవరు పడేశారో వెంటనే గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

# నేరాలు-దారుణాలు

## ఎస్ ఎల్ బి సి కాలువలో పడి మహిళా మృతి

మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు

రూరల్ ఎస్సై సైదా బాబు



**నల్గొండ రూరల్ అక్టోబర్ 05, ప్రభాతవార్త:** నల్గొండ మండలం కతాల్ గూడ గ్రామానికి చెందిన పగడాల అంజలి (28), భర్త కిరణ్ అతని రెండవ భార్య కీర్తి, వారి ముగ్గురు పిల్లలు మరియు ఇతర గ్రామస్తులతో కలిసి కొత్తపల్లి గ్రామ శివారులో గల ఎస్ఎల్బీసీ కాలువ నందు బెడ్ షీట్స్ ఉతికేసిన అనంతరం ఈత కొడుతుండగా, వారి గ్రామానికి చెందిన జిల్లేపల్లి దీక్షిత్ !! చిన్ను అనే బాలుడు నీటిలో మునిగిపోతున్నారు. గమనించిన అంజలి బాలుడు దీక్షిత్ ను రక్షించే క్రమంలో అంజలిని బాలుడు బిగ్గరగా పట్టుకోవడంతో ఇద్దరు నీటిలో మునిగి కొట్టుకుపోతున్నారు. వెంటనే అక్కడ ఉన్న నారబోయిన రామకృష్ణ అనే వ్యక్తి దీక్షిత్ నీ కాపాడారు. సదరు పగడాల అంజలి నీటిలో కొట్టుకుపోయి చనిపోయింది. మృతురాలు ఆచూకీ గురించి వెతుకుతుండగా కొత్తపల్లి బ్రిడ్జి వద్ద కొట్టుకుపోతున్న అంజలిని ఆమె భర్త కిరణ్, పాలడుగు నాగార్జున ఇద్దరు కలిసి శవాన్ని బయటకు తీసినారు.మృతురాలు భర్త కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు తెలియచేశారు.

## రెండు బస్సుల మధ్య ఇరుక్కుపోయిన కారు

– ముగ్గరికి గాయాలు






**చిట్యాల, అక్టోబర్ 5 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో రెండు బస్సుల మధ్యన కారు ఇరుక్కుపోయి నుజ్జునుజ్జుగా మారి అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలైన ఘటన చిట్యాల పట్టణ శివారులో జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిట్యాల ఎస్.ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం !! విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు చిట్యాల పట్టణ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే రహదారిపై ట్రాఫిక్ జామ్ కారణంగా బస్సును నిలిపివేసింది. దాంతో వెనుక వస్తున్న కారు కూడా ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు వెనుక ఆగింది. ఇదే సమయంలో వెనుకనుంచి అతివేగంగా వస్తున్న కేవీఆర్ ట్రావెల్స్ బస్సు ఆగి ఉన్న కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ కారు రెండు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల మధ్య ఇరుక్కుపోయి పూర్తిగా నుజ్జు నుజ్జయింది. కారులో ప్రయాణిస్తున్న మచిలిపట్నం నివాసులు గొర్రె జోష్ కుమార్, చల్ల శ్రీహర్షలకు తీవ్ర గాయాలు కాగా, పైలా మురళీ స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నార్కట్ పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అతివేగంగా బస్సును నడిపిన కేవీఆర్ ట్రావెల్స్ డ్రైవర్ జోవన్నపూడి విజయ్ కుమార్పై బాధితుడు పైలా మురళి తండ్రి పాండురంగారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**మల్లాపూర్,ప్రభాతవార్త:**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక,బయట మార్కెట్లో మక్కలకు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో బయట మార్కెట్లో రేటు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** కోరుట్ల నియోజకవర్గంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని, బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబులు పేర్కొన్నారు. ఆదివారం కోరుట్ల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామ గ్రామానా స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలలో ఒకటి నెరవేరలేదని ఆరోపించారు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలపై, 6 గ్యారంటీలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించి బిజెపిపై జనాదరణ పొందేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించి గెలుపు గుర్రాలను నిలిపి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బిజెపిని ముందు ఉంచాలని సూచించారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎలేటి నరేందర్ రెడ్డి, బద్దం గంగాధర్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బింగి వెంకటేష్, బొడ్ల నగేష్, రమేష్ యాదవ్, సోంపేట విజయ్, కుడుకల రఘు, పన్నాల రాఘవరెడ్డి, నందకిషోర్, విజయ్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, అక్టోబర్ 05, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వెంబాయి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాటం వెంకటేశం, జనగాం రవీందర్ గౌడ్, ఏనుగు రఘుమారెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, అద్దెల లింగారెడ్డి, బట్టు అయిలేష్, అద్దెల సుధీర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య

మిర్యాలగూడ. అక్టోబర్ 5 ప్రభాతవార్త



ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డి తండాకి చెందిన బానోతు దాసు చిన్న కుమార్తె బానోతు అనుజ (19) నెల రోజులుగా హైదరాబాద్ లో సెల్ పాయింట్ లో పనిచేస్తూ దసరా పండుగ కోసం ఇంటికి వచ్చింది. వచ్చినప్పటి నుండి మోనంగా ఉంటున్న అనుజ ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కొక్కానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు.

## బతుకమ్మ ఘాట్ లు శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని బతుకమ్మ ఘాట్ లను మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో ఆదివారం శుభ్రపరచినట్లు మున్సిపల్ సిబ్బంది పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ పురస్కరించుకుని,బతుకమ్మ ఘాట్లో సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేసినందున,బతుకమ్మ ఘాట్ల నుండి ఎంగిలి పూల బతుకమ్మ లను కంపోస్ట్ యార్డ్ కు తరలించడం జరిగిందని కమిషనర్ మోహన్ తెలిపారు. ఎంగిలిపూల బతుకమ్మలను కంపోస్ట్ యార్డ్ కు తరలించి, ఎరువుగా తయారు చేయడం జరుగుతుందని, ఎరువును పట్టణంలోని నాటిన మొక్కలకు,డివైడర్ల పైన మొక్కలకు,నర్సరీలో పెంచుతున్న మొక్కలకు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్,ముజీబ్,పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

**నడిగూడెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

మండలంలోని నడిగూడెం జడ్పీటిసి, బృందావనపురం, కరివిరాల, రామచంద్రపురం, వల్లాపురం, రత్నవరం,రామాపురం, సిరిపురం ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలలోసిపిఎం పోటీలో ఉంటుందని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.ఆదివారం మండలంలోని బృందావన పురం గ్రామంలో చేపల బిక్షం అధ్యక్షతన జరిగిన శాఖా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తున్న సిపిఎంపార్టీ జెడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో పోటీలో ఉంటుందని అన్నారు.రైతులపక్షాన ,గ్రామపంచాయతీ కార్మికులపక్షాన,ఉపాధిహామీ కూలీలు,ఫీల్డ్ అసిస్టెంట్ల పక్షాన,ఆశాలు ,అంగన్వాడీలు, వెలుగు హమాలీ కార్మికులు,తాపీ వర్కర్స్ యూనియన్,ఆటో యూనియన్,ప్రభుత్వ ఉద్యోగస్తుల పక్షాన,నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేస్తున్న సిపిఎంని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు.ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ప్రజాఉద్యమాలు చేపట్టి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు.స్థానికసంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సహకరించాలన్నారు.ఈ సమావేశంలో మండలకమిటీ సభ్యులు కోరట్ల శ్రీనివాస్,మాజీ వైస్ఎంపీపీ,మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, బొడ్డు వెంకటనారాయణ, శాఖ కార్యదర్శులు మునుకు వీరస్వామి బొడ్డు సత్యనారాయణ, కాసాని చంద్రరావు, కాసాని రాంబాబు, జమ్మి ఎల్లయ్య, నోసిన అంజి, తురక కనకం, బొడ్డు లక్ష్మీకాంతయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, మండవ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




## సహజ సిద్ధ పద్ధతులతో చీడపీడల నివారణ

**నడిగూడెం,అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



కంది పంటలో సహజ సిద్ధ పద్ధతులతో చీడ పీడలను నివారించవచ్చని సిరిఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మెలుగూరి గోపయ్య (గోపి) తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని బృందావనపురం లో సాగులో ఉన్న పలువురి కందిపంట క్షేత్రాలను సందర్శించిన అనంతరం ఆయన రైతులతో మాట్లా డారు.కందిలో శనగపచ్చ పురుగు, పేనుబంక, దీపపు పురుగులు, ఆకుచుట్టు పురుగులు,తామర పురుగులు,నల్లి ఆశించి నష్ట పరుస్తుందన్నారు. వీటి నివారణకు 5 శాతం వేపకషాయం నీమాస్త్రం వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు.పంట పెరుగుదలకు రసాయన ఎరువులకు బదులుగా ఘన జీవామృతం,ద్రవ జీవామృతం వాడాలన్నారు. ఎర పంటగా పంట చుట్టూ 100 కి పైగా బంతి మొక్కలు నాటాలని,అలాగే 4 సాళ్ళు జొన్న రక్షిత పంటగా వేయాలన్నారు.సహజ సిద్ధంగా పండించిన కందికి అధిక ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో రైతులు కాసాని వినోద్,వీరారెడ్డి,నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయానికి కొత్త ట్రస్ట్ బోర్డు

**ఆలేరు ,అక్టోబర్ 5 ,ప్రభాతవార్త:**



ఆలేరు సాయిబాబా దేవాలయానికి కొత్త ట్రస్ట్ బోర్డు ఏర్పాటైంది.భక్తుల సమక్షంలో జరిగిన సమావేశంలో బోర్డు సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆదివారం చైర్మన్గా బొట్ల పరమేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్లుగా కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, ప్రధాన కార్యదర్శి గా సముద్రాల శ్రీనివాస్ (ఐడియా),కార్యనిర్వాహక కార్యదర్శిగా అయిత వెంకటేశ్వర్లు,కోశాధికారిగా మురారి శెట్టి రాజేశ్వర్, సహాయ కార్యదర్శిగా సీత నవీన్ నియమితులయ్యారు.ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎనగందుల శ్రీనివాస్, కందుల నర్సింగరావు,పొల్లేటి ప్రకాష్,ముష్కి శ్రీనివాస్రెడ్డి,మురారి శెట్టి వెంకటేష్ ఉన్నారు.న్యాయ సలహాదారుగా మొగుళ్ల రాజిరెడ్డి (న్యాయవాది), అకౌంట్స్ అండ్ ఆడిట్గా మడిపల్లి సత్యం బాధ్యతలు స్వీకరించారు.కొత్తగా ఏర్పాటైన ట్రస్ట్ బోర్డు సాయిబాబా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.

## ఆందోళనకు సిద్ధమవుతున్న అన్నదాత

**నడిగూడెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

సన్నధాన్యానికి యాసంగి సీజన్ కు సంబంధించి బోనస్ నేటికీ ఇవ్వక పోవడంతో అన్నదాత ఆందోళనకు సిద్ధమవుతున్నారు.2024-25 సంవత్సరానికి సంబంధించి వానాకాలంలో కూడా కొంత మేరకు బోనస్ పెండింగ్లో ఉంది. యాసంగి సీజన్లో ఒక్క పైసా కూడా బోనస్ చెల్లించలేదు. క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిన ప్పటికీ నేటికీ అమలుకు నోచుకోకపోవడంతో అన్నదాత ఆందోళన చేసేందు కు సిద్ధమవుతున్నారు.ఈ మేరకు వామపక్షాల నాయకులు కూడా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు మద్దతు ప్రకటించేందుకు నిర్ణయించుకున్నారు.ఎన్నికలకోడ్ అమల్లో ఉన్నందున బోనస్ పైకం మంజూ రు చేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది.రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల బోనస్ పైకం పెండింగ్ లో ఉంది.ఒకేసారి అంత మొత్తంలో పైకము ప్రభుత్వం మంజూరు చేస్తుందా అనేది ప్రశ్నార్థకమే.మరో నెల రోజుల్లో వానాకాలం ధాన్యం చేతికి వచ్చే సమయం ఆసన్నమైంది.ఇప్పటికే అధికారులు వానాకాలం ధాన్యం కొనుగోలు కు ఏర్పాట్లు చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.యాసంగిలో పెండింగ్ లో ఉన్న బోనస్,ఈ వానాకాలం సీజనకు సంబంధించి బోనస్ ఒకేసారి చెల్లించాలంటే ప్రభుత్వంపై భారం పడుతుంది.వానాకాలం ధాన్యం చేతికి వచ్చే సమయానికి గత యాసంగి సీజన్ సన్నధాన్యానికి బోనస్ చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.లేని పక్షంలో ఆందోళన చేపడుతామని అంటున్నారు.

## 8 న హైకోర్టు తీర్పు పై ఆశావాహుల ఎదురుచూపులు

**మునగాల ,అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ఈనెల 8 న ఎన్నికల రిజర్వేషన్ పై స్పష్టమైన హైకోర్టు తీర్పు వస్తుందని ఆశావాహులు ఎదురుచూపులు చూస్తున్నారు.ఇటీవల కాలంలో విడుదల చేసి న రిజర్వేషన్ ఆశావాహులకు ఆశలు నిరాశ అయినట్లు తెలుస్తుంది. తిరిగి తూదిగా ఈనెల 8న తీసుకునే నిర్ణయం పై ప్రధాన పార్టీల నాయకులు, సీనియర్లు,ఎన్నికల విశ్లేషకులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. ఎన్నికల తీర్పుపై రిజర్వేషన్లు మార్పులు జరుగుతాయని నమ్మకంతో ముందడుగు వేసేందుకు పలువురు ఆశావాహులు నిత్యం ప్రధానపార్టీల మండల అధ్యక్షు లకు స్వయంగా కలుస్తూ రిజర్వేషన్ ఖరారు అయితే తమ పేరు సూచిం చాలని అభ్యర్థిస్తున్నారు.మండలంలో కాంగ్రెస్పార్టీలో అభ్యర్థుల పోటీ తత్వం ఎక్కువ గా కనిపిస్తున్నట్లు తెలుస్తుంది.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు ఎన్నికల ప్రక్రియ నియమాలపై ఆయా శాఖల అధికారు లకు,ప్రజాప్రతి నిధులకు విధివిధానాలను పూర్తిస్థాయిలో సూచన చేస్తున్నారు.ఏదేమైనప్పటికీ 8న కోర్టుతీర్పు మండలం లో రాజకీయ ఎన్నికలు రసవత్తంగా మారనున్నాయి.

## శర్బనాపురం లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఆలేరు ,అక్టోబర్ 5, ప్రభాతవార్త :**



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలోని శ్రీ శారద నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ ఏకమై కృషి చేయాలని నరేష్ పిలుపునిచ్చారు.పార్టీ అభ్యర్థులను విజయం సాధింప జేయడం లక్ష్యంగా ఈసమావేశాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సీత శ్రీహరి,సైదాపురం శాంతమ్మ, రామచర్ల నర్సింగరావు, సీత సత్యనారాయణ, శ్రీశైలం, రమేష్, వెంకటేష్, గడ్డమీది నరేష్, సైదాపురం సురేష్, బోడ నరేష్, వెంకటేష్, సిరిగిరి సారయ్య, బుగ్గ నవీన్, సిరిగిరి స్వామి, ఉపేందర్, బోడ శ్రీకాంత్, అనిల్, వట్టపు నర్సింహులు, ప్రవీణ్, బోడ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ పరామర్శ, ఆర్థిక సాయం

**రాజాపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం నరసాపురం గ్రామ మాజీ పాల సొసైటీ చైర్మన్ రామిడి బాపిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబాన్ని చైర్మన్లు పరామర్శించి ఆదివారం ప్రగాఢసానుభూతి తెలిపారు.కుటుంబాన్ని పరామర్శించిన సందిల భాస్కర్గౌడ్ ఆర్థికసాయం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నల్గొండ జిల్లా చైర్మన్లు జన్నపల్లి బాలరాజురెడ్డి,రంగ పాండు, పోసుగొండ దశరథ,ఏమ్మా వెంకటేష్,శీలం ఉపేందర్రెడ్డి,గొల్లపల్లి మల్లారెడ్డి, గుర్రాల రాజు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు అకడమిక్ క్యాలెండర్లు

**నడిగూడెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ఈ విద్యా సంవత్సరానికి ఎస్ సి ఈ ఆర్ టి ప్రభుత్వ పాఠశాలలకు అకడమిక్ క్యాలెండర్లను అందజేసేలా విద్యాశాఖ నిర్ణయించింది. అందరికీ సమాచారం తెలిసేలా ఏ నెలలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి, పరీక్షల నిర్వహణ,సెలవులు,సమావేశాలు తదితరఅంశాలను సదరు క్యాలెండర్లలో రూపొందించారు.విద్యార్థులకు పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి పూర్తి సమాచారం ఈ క్యాలెండర్లలో పొందుపరిచి అందుబాటులో ఉంచుతున్నారు.జిల్లాకు 882 క్యాలెండర్లను కేటాయించారు.ఈ క్యాలెండర్లను ఇప్పటికే ఆయా మండలాల్లోని ఎమ్మార్సీ లకు చేర్చారు.పాఠశాలలకు పంపిణీ చేసే కార్యక్రమం కొనసాగుతుంది. సిఆర్పీలు ఈ క్యాలెండర్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేస్తున్నారు.ఈనెల 4 నుంచి పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఒక్కొక్క పాఠశాలకు ఒక క్యాలెండర్ ఎంఆర్సి లో ఒకటి చొప్పున, డీఈవో, కలెక్టర్ కార్యాలయాల్లో రెండు చొప్పున క్యాలెండర్లు ఉంచాలని నిర్ణయించారు.ఈ మేరకు పంపిణీ చేస్తున్నారు.జూన్ 12 నుంచి ఏప్రిల్ 23 వరకు నిర్వహించే ప్రతి కార్యక్రమం ఈ క్యాలెండర్లలో పొందుపరిచారు. అన్ని పరీక్షలకు సంబంధించి వివరాలను క్యాలెండర్లలో పేర్కొన్నారు. ఇవి సమాచారం తెలుసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి.

## కోదాడ ఎమ్మెల్యే కి దసరా శుభాకాంక్షలు తెలిపిన సి ఐ,ఎస్ ఐ లు

**హుజూర్నగర్ క్రైమ్,అక్టోబర్ 5,ప్రభాతవార్త:**



హుజూర్నగర్ సిఐ చరమందరాజు,ఎస్ఐ బండి మోహన్బాబు లు కోదా డ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి కి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 5 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామ సమీపంలోని ఓపెన్ప్లేస్ లో శుక్రవారం రాత్రి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై యాదగిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.ఎస్ఐటి బృందం ఆధ్వర్యంలో రైడ్ చేసి సంఘటన స్థలంలో 3000 రూపాయల నగదు,ఆరు మొబైల్ ఫోన్లు, రెండు సెట్ల పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సాగర్ కు స్వల్పంగా తగ్గిన వరద

## ˘జలాశయం నీటిమట్టం 587.50 అడుగులకు

*˘సాగర్ ప్రభాతవార్త అక్టోబర్ 5*

నాగార్జునసాగర్ జలాశయానికి స్వల్పంగా వరద నీరు,తగ్గడంతో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం సాయంత్రము క్రస్ట్ గేట్లను మూసివేశారు,ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రాల ద్వారా నీటి విడుదల కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 55,131,క్యూసెక్కుల నీరు వచ్చి



చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం587.50,అడుగులుగా ఉంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.8030,టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉంది,కుడి కాల్వ ద్వారా 10,040,క్యూసెక్కులుఎడమ కాల్వ ద్వారా 8,896,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33,495, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు,నీటి విడుదల కొనసాగుతుంది,ప్రాజెక్ట్ నుంచి పూర్తిస్థాయి నీటి విడుదల 55,131 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవు తుంది.




## చలకుర్తి చిన్నారుల గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్

*పెద్దవూర అక్టోబర్ 5 ప్రభాతవార్త*




చెన్నై లోని తాభరం ప్రాంతంలోనీ ఎస్ ఐ వి ఈ టి కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ అటెండ్ లార్జెస్ట్ కరాటే డిస్ప్లే నందు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంలో భాగస్వామ్యులు అయ్యారు . ఇట్టి గిన్నిస్ రికార్డు నందు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు , కర్ణాటక , కేరళ కు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు . ఈసందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ ఇట్టి గిన్నిస్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందని తమపై బాధ్యత కూడా పెంచిందన్నారు. మునుముందు మరింత కఠోరశ్రమతో సాధన చేసి మరెన్నో అంతర్జాతీయ పతకాలు సాధించి పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతలు తెస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకువస్తామన్నారు. చిన్ననాటి నుండే శిక్షణ ఇప్పించి నిరంతరం తమవెంట ఉండి నడిపిస్తున్న తల్లితండ్రులకు , శిక్షణలో మెళకువలు నేర్పించి మంచి మంచి అవకాశాలు ఏర్పాటు చేసిన కోచ్ మహేష్ నాయక్ కు ధన్యవాదాలు తెలియచేశారు.

## తండ్రికి, సోదరికి గుడి కట్టించిన తనయుడు



*కారేపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త*

గంగారం తండాలో తండ్రి నునావత్ మోతిలాల్, సోదరి డాక్టర్ అశ్విని కి మోతిలాల్ తనయుడు నునవత్ అశోకు గ్రామంలో గుడి కట్టించి, గుడిలో విగ్రహాల ప్రతిష్ట చేశాడు. తల్లి నేజీ తో కలిసి ఆదివారం విగ్రహాలను ఆవిష్కరించారు. గత సంవత్సరంసింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామపంచాయతీ గంగారం తండాకు చెందిన యువ సైంటిస్ట్ నూనావత్ అశ్విని,తండ్రి నూనావత్ మోతిలాల్ లు!! మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం ఉదయం ఆకేరు వాగులో గల్లంతయ్యారు. మధ్యాహ్నం వరకు అశ్విని మృతదేహం లభ్యం కాగా, రెండవ తేదీన మోతిలాల్ మృతదేహం లభ్యమైంది. తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకాలను మరువలేక మృతి చెందిన మోతిలాల్, అశ్విని పేరు మీద ఆమె సోదరుడు అశోక్ ఈ ఆలయం ఏర్పాటు చేసి, తల్లితో కలిసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్



*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 5:*

అనుముల మండలం హజారిగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యనమల సత్యం మాతృమూర్తి, మాజీ మార్కెట్ చైర్మన్ కుంటి గొర్ల పాపయ్య సోదరి జానపాటి సైదమ్మలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి అండగా ఉంటానన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఓబులేని రాంప్రసాద్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చేగొండి కృష్ణా, వీర్రాజు, సురబి రాంబాబు, దుండిగల్ శ్రీను, బొమ్మి శెట్టి వెంకటేశ్వర్లు, గురజాల సైదులు,పాగడోజు సైదా చారి, వహాబ్, కుంటిగొర్ల వెంకన్న, కంసాని శ్రీను, కుంటిగొర్ల గణేష్, బుర్రి వెంకటేశం, చిమట నాగయ్య, ఎర్రబోయినా వెంకటేశ్వర్లు, కుంటిగొర్ల పిచ్చయ్య, జానపాటి భాస్కర్, కుంటిగొర్ల శశిధర్ షేక్ కరీమ్, మొదాల ఆంజనేయులు, బోల్లేపల్లి మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమ్యులపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి.

*పెద్దవూర అక్టోబర్ 5 ప్రభాతవార్త*



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీ న్నారాయణ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆదివారం పెద్దవూర మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం దోరేపల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీ న్నారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల తరఫున నిబద్ధతతో పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారని విమర్శించారు. అలాంటి రాజకీయ పార్టీలకు ఓట్లు వేయకుండా తిరస్కరించాలని ప్రజలను కోరారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాన్ని అడ్డం పెట్టుకొని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందని మతం మైకంలో ప్రజలనుంచి దేశ సంపదను బడా కార్పొరేట్లకు దోచిపెడుతుందని రాష్టంలో బిజేపీని తరిమికొట్టాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే రైతుల భూమి తీసుకోవాలని బలవంతంగా ప్రయత్నిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, మండల నాయకులు ఎస్ కె బషీర్,దుబ్బ ఏడుకొండలు, మాగ్దూం మొహిద్దిన్,దేశ్యానాయక్, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నా రు.

## 12 అడుగుల పొడవునా పెరిగిన బెండకాయ మొక్కలు

*కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త :*




ఊట్కూరు లెనిన్ నగర్ బీసీ కాలనీ లో మాజీ ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ ఇంటి ఆవరణంలో బెండకా య మొక్కలు 12 అడుగుల పొడవునా పెరిగి చూపర్లను ఆకట్టుకుంటున్నాయి. కూరగాయల పెంపకం కొరకు వేసిన బెం డకాయ విత్తనాలు మొలకెత్తి ఏపుగా సుమారు 12అడుగు వరకు పెరిగి కాలనీ వాసులను,గ్రామస్థులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.అట్టి బెండకాయ మొక్కలను చూసేం దుకు స్థానికులు,ముఖ్యంగా మహిళలు,రైతులు ఆసక్తిని ఎంతగానో కన పరుస్తున్నారు.

## పులిచెర్లలో ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించడం అభినందనీయం



*పెద్దవూర అక్టోబర్ 5 ప్రభాతవార్త*

మండలంలోని పులిచెర్ల గ్రామంలో సాయి ఫ్యా మిలీ స్ రెస్టారెంట్ ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమని సీనియర్ నాయకులు దేవసాని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పులిచెర్లలో సాయిస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రైతులు ప్రజలు వివిధ పనుల కోసం గ్రామానికి వస్తూ ఉంటారని పనులు ఆలస్యం అవ్వడంతో సమయానికి భోజనం చేద్దామంటే సుమారు 15 కిలోమీటర్లు వెళ్తే కానీ హోటల్లు రెస్టారెంట్లు ఉండవని దాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో రెస్టారెంట్ ఏర్పాటు చేసిన యజమాని బొడ్డుపల్లి చిరంజీవిని అభినందించారుఈ కార్యక్రమంలో ఇంద్రకంటి వెంకటరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లక్ష్మ్మయ్య, కూన్ రెడ్డి, ముత్యంరెడ్డి, గడ్డంపల్లి బిక్షం రెడ్డి, చాపల వెంకట్ రెడ్డి, బుడిగపాక లక్ష్మీ న్నారాయణ, సత్యనారాయణ వెంకటయ్య, గిరి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్ అవినీతిపై విచారణ జరిపించాలి

**ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం**

**ఆఫ్‌టైప్ మొక్కల సంక్షోభానికి బాధ్యులెవరు**

**రాష్ట్ర సదస్సులో రైతు నేత జూలకంటి**

ప్రభాతవార్త/ఖమ్మం





తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో విచ్చలవిడిగా పేట్రేగిపోతున్న అక్రమాలపై తక్షణం ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని రైతుసంఘాల ప్రముఖులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణా ఆయిల్‌ఫెడ్ గ్రోయర్స్ అసొసియేషన్ అధ్యక్షులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి అధ్యక్షతన ఖమ్మంలో జరిగిన స్టేట్‌లెవెల్ ఆయిల్‌పాం రైతు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ఈ సాగుకోసం అనేక ప్రణాళికలూ, ఆర్థిక చేయూత అందిస్తున్నా ఫెడరేషన్ నియంతృత్వ పోకడలమూలంగా రైతాంగం ఆయిల్‌పాం పట్ల విముఖత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుళజాతి సంస్థలకు తలొగ్గిన ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్నదని దుయ్యబట్టారు. తెలంగాణా వ్యాప్తంగా సరఫరా చేయబడిన విదేశీ విత్తనాల్లో జన్యులోపాలుండి, వేలాది రైతులు తమ తోటల్లో దిగుబడులు లేక అల్లాడిపోతున్నా సర్కార్‌కి చీమైనా కుట్టినట్లు లేదని ఆరోపించారు. ఐదారేళ్ళపాటు అష్టకష్టాలు పడి పామాయిల్ తోటలు పెంచుకోగా చివరికి గెలలు రాకపోవడంతో తీవ్ర నష్టానికి గురయ్యారని, సంఘ నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, కె పుల్లయ్య, ల నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దీనిపై స్పష్టమైన సమాచారాన్ని సమాఖ్యకి సమర్పించినా, వందలాది ఎకరాల్లో ఆరేళ్ళు దాటిన తోటల్ని నిలువునా పెకిలించి వేస్తున్నా అధికారులు వినోదం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా అశ్వారావుపేట, అప్పారావుపేట ప్రాసెసింగ్ యూనిట్ల సామర్థ్యాన్ని పెంచకపోవడం వెనుక ఏం జరిగిందో యంత్రాంగం బయటికొచ్చి రైతుకు సంజాయిషీ ఇవ్వాలన్నారు. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ నిర్వాకంపై సమగ్ర నివేదిక ఇప్పటికే సిద్ధమైందని, వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ సమస్యలపై జాతీయ స్థాయి చర్చకు పెడతామని రంగారెడ్డి వెల్లడించారు. సంఘ ప్రముఖులు మహేశ్వరరెడ్డి, బొంతు రాంబాబు, కె పుల్లయ్య, కారం శ్రీరాములు మాట్లాడుతూ నపుంసక మొక్కల వల్ల రూ.కోట్లల్లో నష్టం సంభవించిందని, రాష్ట్రంలో మూడు చోట్ల ప్రభుత్వ ప్రాసెసింగ్ యూనిట్లు ఉంటే, ఏకంగా 13 ప్రాంతాలను ప్రైవేటైజేషన్ చేసి పారేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా ప్రైవేటు పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంలో సగటు రైతు నలిగిపోవాల్సిన భయంకర పరిస్థితులు ఎంతో దూరంలో లేవన్నారు. ఆఫ్‌టైప్ వ్యవహారంమీద తాము ఇదివరలో కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, శాస్త్రీయ అధ్యయనం జరిగిందని, కానీ ఆ వివరాలను ఫెడరేషన్ గోప్యంగా ఉంచడం అన్యాయమని తక్షణం బయటపెట్టాలన్నారు. వీటితోపాటు అనేక తత్తిమా అవకతవకలపై తాము ఒక నివేదికను సిద్ధంచేశామని, వీటన్నింటిమీదా ఏనాటికైనా సమగ్ర విచారణ జరిగేలా తమ పోరాటం సాగుతుందని, ఇదంతా కేవలం పామాయిల్ రైతు శ్రేయస్సు కోసమే తప్ప, ఇందులో మరో ఆలోచనలు ఉండవని, అందువల్ల రైతాంగమంతా పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారానికి కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రైతు ప్రముఖులు రావు జోగిబాబు, చెలికాని వెంకటరావు, చెలికాని సూరిబాబు, దొడ్ల చక్రధరరెడ్డి, వనపర్తి జిల్లా నుంచి బుచ్చన్న, నల్గొండ నుంచి గురవారెడ్డి, సూర్యాపేట నుంచి సంగీతారెడ్డి, చింతనిప్పు చలపతిరావు, ధనమ్మ, పాషా, సత్యనారాయణరెడ్డి, లతో పాటు పెద్దసంఖ్యలో రాష్ట్రవ్యాప్త రైతాంగం హాజరయింది.




## స్థానిక ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటుదాం...

చండూరు,5అక్టోబర్,ప్రభాతవార్త:




త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేసి సత్తాచాటాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం చండూరులోని పార్టీ కార్యాలయం వ నిర్వహించిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో సిపిఐ బలమున్న గ్రామాలలో పోటీ చేయుటకు సిద్ధంగా ఉండాలన్నారు.ఎంపిటిసి,సర్పంచ్‌గా పోటీ చేయుటకు సిపిఐ శ్రేణులు సిద్దంగా ఉన్నారని,నిత్యం పేదప్రజల సమస్యలకోసం పోరాటాలు,ఉధ్యమాలు నిర్వహించే సిపిఐని గెలిపించడానికి ప్రజలు కంకణబద్దులై ఉన్నారని తెలిపారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తిప్పర్తి రాములు, కార్యవర్గ సభ్యులు బరిగల వెంకటేష్,కర్నాటి వెంకటేశం, సిహెచ్ ఉషయ్య,గంట రమేష్,ఇరిగి సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

# పేట "బిఆర్‌ఎస్‌లో" అసమ్మతి జ్వాలలు

**పార్టీని నాశనం చేస్తున్న "మెచ్చా..రేగా" ల నియంతృత్వం**

**ప్రతీ నియోజకవర్గంలో తొత్తులతో క్షుద్ర రాజకీయాలు**

**అధిష్ఠానం పట్టించుకోకుంటే తీవ్ర పరిణామాలు**

**ప్రజాభిప్రాయం మేరకు స్థానిక ఎన్నికల్లో నిర్ణయాలు**

**తూర్పారబట్టిన మాజీ ఎంఎల్ఏ "తాటి"**

**అంతకుముందే పార్టీలో ప్రకంపనలు**

**కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

ప్రభాతవార్త/అశ్వారావుపేట

మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు మళ్ళీ తనదైన శైలిలో చెలరేగిపోయారు. ఆదివారం అశ్వారావుపేటలో ప్రెస్‌మీట్ పెట్టిమరీ..,రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావులది నియంతృత్వ పోకడలంటూ దుమ్మెత్తిపోశారు. వీళ్ళిద్దరూ కలిసి బిఆర్‌ఎస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని చెరిగిపారేశారు. ఆయన ఆరోపణల పూర్తిపాఠం ఈవిధంగా ఉన్నది. "ఎన్నికలు పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా.,ఓపక్క అధికార కాంగ్రెస్ మీద ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడుతున్నా దీన్ని అవకాశంగా తీసుకుని బిఆర్‌ఎస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం తేవడం సంగతి అటుంచి..ఈ ఇద్దరి నిర్వాకం కారణంగా ఉన్న కాస్త పరపతి కూడా మంటకలిసి పోతున్నది. జిల్లా ఇంచార్జిగా రేగా కాంతారావు, పేట నియోజకవర్గ నాయకునిగా మెచ్చా నాగేశ్వరరావుల వ్యవహార శైలి పార్టీకి వెన్నుపోటు పొడిచేలా ఉన్నది. జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ పార్టీ క్యాడర్ దూరమైపోతున్నది. అన్ని మండలాల్లోనూ ఇదే దుస్థితి. ఓ పక్కన స్థానిక ఎన్నికలు మంచుకొస్తుంటే.,సమిష్టి విజయాలు సాధించాల్సి ఉండగా.,నిలువునా నిప్పు పెడుతున్నారు. ఈవిషయాలను పార్టీ ఓడిన నాటినుంచీ అధిష్ఠానం దృష్టికి తెస్తున్నా, లొసుగుల్ని ఎత్తి చూపుతున్నా ఎందుకనో పట్టించుకోవడం లేదు. అయినా తాను ఇప్పటికీ ఎప్పటికీ బిఆర్‌ఎస్ తోనే కలిసి నడుస్తా. పత్రికాముఖంగా తన బాధను ఈరోజు వెల్లడిస్తున్నా. ఇదే ఇబ్బందుల్లో పార్టీ శ్రేణులంతా ఉన్నాయి. వాళ్ళు బయటపడటం లేదు.,నేను మాత్రం ఈవిధంగా సమస్యను వెలుగులోకి తేకపోతే పార్టీకి నష్టం చేసినవాడినవుతాను. అందుకనే నిర్మొహమాటంగా పై ఇద్దరు నాయకుల ఒంటెద్దుపోకడలను ఈ రూపంగా అధిష్ఠానం దృష్టికి తెస్తున్నా. సరి చేయాల్సిన బాధ్యత పూర్తిగా వారిదే. లేకపోతే మాత్రం ఇదే పార్టీకివిధేయుడిగానే కొనసాగుతూ.,రానున్న లోకల్‌బాడీ లో ప్రజాభిప్రాయం మేరకు ప్రత్యేక "ప్యానల్" నడపడానికి కూడా వెనుకాడేది లేదు". ఇదీ తాటి వెంకటేశ్వర్లు మాట్లాడిన మాటలు.

### దీనికి ముందే "పేట" లో ప్రకంపనలు

తాటి తిరుగుబాటు వ్యవహారం అలా ఉంటే.,ఈ పర్యవసానానికి ముందే అశ్వారావుపేట బిఆర్‌ఎస్‌లో పులిమీద పుట్రలా అంతర్గత మనస్పర్థలు చెలరేగి ఏకంగా పార్టీ కొంపుకే నిప్పంటుకుంది. ఎంతో కాలంగా " పార్టీ మండలాధ్యక్ష పదవి ఎంపిక అంశంలో" లోపల్లోపల కాగుతున్న సెగ మొన్న దసరా పండుగనాడు వీధికెక్కింది. ఈ పదవిని మండలంలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ లీడర్‌కి కట్టబెట్టాలని మెచ్చా ఉబలాటపడుతున్నట్లు, అది తమకు సమ్మతం కాదంటూ పట్టణానికి చెందిన మెజారిటీ క్యాడర్ వ్యతిరేకిస్తున్నట్లు చాలారోజులుగా ప్రచారం సాగుతున్నది. ఈ క్రమంలో మండల సమావేశాన్ని అదే దసరా రోజు వినాయకపురంలో పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన సమస్త సన్నాహాలనూ పై పంక్తిలో ఉదహరించిన "మెజారిటీ క్యాడర్" చేపట్టింది. ఐతే చివరి నిముషంలో ఈ వేదికని వినాయకపురం నుంచి ఆసుపాక గ్రామానికి మార్చిపారేశారు. దీంతో అంతర్గత కుమ్ములాటలు కాస్తా పదిమందికీ తెలిసిపోయాయి. తాము ఎంతో శ్రమపడి సమావేశాన్ని ఏర్పాటుచేస్తే కనీస సమాచారం లేకుండా దీన్ని మరోచోటికి ఎలా మారుస్తారని, ఇందుకు నిరసనగా తాము బాయ్‌కాట్ చేస్తామని ఆ "మెజారిటీ క్యాడర్" సున్నితంగా హెచ్చరించినప్పటికీ, మెచ్చా నాగేశ్వరరావు యదావిధిగా ఆ సమావేశానికి హాజరయ్యారు. ఐతే కనీసం తమ మనోభావాల్ని గౌరవించలేదని, తమ నిరసన తెలిసీ సముదాయించలేదని, అందరినీ సమన్వయపరచే కనీస ప్రయత్నం చేయలేదని వారు మనస్తాపం చెందారు. పైగా "మీరు వస్తే రండి లేకపోతే పొండి" అంటూ ఓ కీలక నాయకుడు చాలా కించపరిచేలా మాట్లాడాడని కొందరు సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు ప్రభాతవార్త వద్ద వాపోయారు. ఈ తాజా కుమ్ములాటలతో పార్టీ భ్రష్టుపట్టిపోయే పరిస్థితులు ముంచుకొస్తున్నాయి. పైగా ఈ పర్యవసానం మీద అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు. నియోజకవర్గ ఇంచార్జి మార్పుకోసం కూడా పట్టుబట్టే దాకా వ్యవహారం అదుపుతప్పింది. ఓపక్క తాటి దుమారం.,మరో పక్క గోరుచుట్టుపై రోకలిపోటులా ఆధిపత్య పోరు. దరిమిలా కాంగ్రెస్ నెత్తిన పాలు పోసినవాళ్ళవుతున్నారు. ఈ మాట ఎందుకనాల్సివస్తున్నదంటే.,సహజంగానే అధికార పార్టీకి ఏదోరూపంలో ప్రజలనుంచి వ్యతిరేకతలుంటాయి. పైగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ దాదాపు మొదలైపోయింది. ఏ స్థానానికి ఏ అభ్యర్థి కాంగ్రెస్‌కి ధీటయినవారో, ఎక్కడ ఎలా గెలవాలో, వ్యతిరేకతని ఎలా అనుకూలంగా మలుచుకోవాలో.,ఇలాంటి వ్యూహాల్లో మునిగితేలాల్సిన సమయంలో ఇలా వీళ్లల్లో వీళ్లే కొట్టుకుంటుంటే.,అధికార కాంగ్రెస్ ఇంచక్కా సంబరాలే చేసుకుంటుంది మరి. రెట్టించిన ఉత్సాహంతో ఎంఎల్ఏ జారె ఆదినారాయణ నేతృత్వంలో అధికార పార్టీ మండలాల వారీగా అభ్యర్థుల ఎంపికల్లో మునిగి తేలుతున్నది. సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఈరోజునే అమెరికానుంచి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్నారు.

## మాణిక్కమ్మ దశ దిన కర్మకు హాజరైన మంత్రి

ఏన్కూరు,అక్టోబర్ 05, ప్రభాత వార్త



:మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన తోట రాధా కృష్ణ తల్లి మాణిక్య మ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం ఆమె దశ దినకర్మకు వ్యవసా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ హాజరై మాణిక్కమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్ర గాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్,గుత్తా వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, వైస్ చైర్మన్ మల్కం గంగులు,మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, మాజీ ఎంపీపీలు ఆరెం వరలక్షి ్మ,ముక్తి వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శోభన్ నాయక్,వైరా మార్కెట్ క మిటీ చైర్మన్ బోళ్ల గంగారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,టి డిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్,మాజీ మండల అధ్యక్షుడు కొనకంచి రామ కృష్ణ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మండల నాయకులు బానోతు రామారావు,తాళ్లూరి అప్పారావు,ఎంఁద్రాతి శ్రీను,ఆరెం రామయ్య,కొప్పుల ప్రభావతి రెడ్డి,వాసిరెడ్డి వెంకటేశ్వర్లు,మాదినేని అశోక్,వేముల రమేష్ బాబు,ఒక్కం తుల నాగార్జున,పమ్మి అశోక్,నవీన్, ఎంఁత్రాతి సాయి,పంతగాని నరేష్, నరసింహా రావు,నిమ్మల నాగేశ్వరరావు,నిమ్మల నరేందర్,నాగరాజు,శివ, సేవియా,సురేష్ త దితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలికి మాతృ వియోగం

కారేపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్ నాయకురాలు, సీతారామ హోటల్ యజమాని, అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పప్పుల నిర్మల మాతృమూర్తి జంగం వెంకటమ్మ ఆదివారం అనారో గ్యంతో పుల్లూరు గ్రామంలో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,గుగులోత్ సంతోష్ లు వెంకటమ్మ భౌతిక కాయానికి పూలతో నివాళులు అర్పించి, నిర్మలను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అమ్మా నేను జవాన్ ని అవుతా



ఎన్నటికైనా దేశ రక్షణ కోసమే నా జీవితం...

మరో కర్ణల్ సంతోష్ గా దేశ సేవ చేస్తా...

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 05** అమ్మా నేను ఎన్నటికైనా వీర జవాన్ ని అవుతా, ఏ ఉద్యోగం చేయను, నేను ఎంత చదివినా జవాన్ గానే దేశరక్షణ కోసం,మరో కర్ణల్ సంతోష్ గానే మరణిస్తా అని అన్న మాటలను తలుచుకుంటూ సైనికుడు కాకముందే అకాల మరణం చెందిన కొడుకు మృతదేహం వద్ద ఆ తల్లి రోధిస్తుంటే ఆమె బాధ అందరి హృదయాలను కలచి వేసింది. శనివారం మిత్రులతో కలిసి నార్కట్పల్లి మండలం లోని జువ్వి గూడెం గ్రామంలో ఫామ్ హౌస్ లో స్నేహితులతో కూడి గెట్టుగెదర్ పార్టీ చేసుకొని అనంతరం అక్కడున్న స్విమ్మింగ్ పూల్ లాగా ఉన్న బావిలో ఈత కొట్టడానికి వెళ్లి చౌటుప్పల్ పట్టణానికి చెందిన హర్షవర్ధన్ తో పాటు నార్కట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపార వేత్త నల్లగొండ నాగరాజు స్వాతి దంపతుల కుమారుడు రిషిక్ తో ఈత కొట్టడానికి వెళ్లి తిరిగిరాని లోకానికి వెళ్లారు. విషయం తెలుసు కున్న తల్లిదండ్రులు రోదన వర్ణనాతీతం. ఆదివారం మృతదేహాలకు పోస్టు మార్టం అనంతరం హర్షవర్ధన్ కు చౌటుప్పల్ గ్రామంలో అంత క్రియలు నిర్వ హించారు. అదేవిధంగా నార్కట్పల్లిలో రిషిక్ కు అంతక్రియలు నిర్వహించారు. దేశం కోసం ప్రాణా లర్పించాలన్న కోరిక ఉన్న కొడుకు మృతదేహాన్ని సైనికుడి దుస్తులతో అలంకరించి తుది వీడ్కోలు పలికారు. ఎంతో ఉన్నత భావాలు కలిగిన తమ కుమారుడు అకాల మరణం చెందినప్పటికీ కొడుకు ఆశయ సాధనలో ఒక మెట్టుగా అతని కళ్ళను లయన్స్ క్లబ్ వారికి నేత్రదానం చేశారు . రిషిక్ అమర్ రహే... జై జవాన్... అని నినదిస్తూ అంతిమ యాత్రను కొనసాగించారు. అన్నయ్య లే.. అంటూ రిషిక్ సోదరుడు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే అతన్ని ఓదార్చడం ఎవరి వల్లా కాలేదు. చెట్టు అంత ఎదిగిన కొడుకు తనకు చేదోడు వాదోడుగా ఉంటాడనుకునే తండ్రి దుఃఖం మరింత బాధకరం. ఏనాడు తల్లిదండ్రుల మాట జవదాటలేదని,వారు చెబుతూ విలపిస్తుంటే ఆ తల్లిదండ్రుల శోకాన్ని తీర్చడం ఎవరివల్ల కాలేదు.ఈ అంతిమయాత్రలో నార్కట్పల్లి పట్టానానికి చెందిన మాజీ జడ్పిటిసి దూరమెట్ల





సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, బిజెపి రాష్ట్ర నాయకులు పజ్జురి వెంకట్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, పాల్గొని రిషిక్ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ తల్లిదండ్రికైనా ఎదిగిన కొడుకు చనిపోవడం ఎంతో బాధాకరమని, ఇలాంటి బాధలు పగవారికి కూడా రావద్దని వారన్నారు. శ్రద్ధాంజలి ఘటించి అంతమయాత్రలో పాల్గొన్న నార్కట్పల్లి బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు, మెడబోయిన రాంబాబు, ఇడుకుల్లా బిక్షమయ్య, గట్టు కృష్ణయ్య, అమరవాది రాములు, బూరుగు సంతోష్, ప్రజ్ఞాపురం సత్య నారాయణ, అర్థం శ్రీనివాస్, పాల్వాయి ప్రసాద్, బండారు శ్రీనివాసులు, నల్లగొండ రాంబాబు, శ్రీనివాసులు, బండారు రమేష్, ఇడుకుల్లా సంపత్, మట్టిపల్లి శ్రీనివాస్, మట్టిపల్లి రాజు, దోసపాటి రఘు, మరియు పట్టణ ప్రజలు నాయకులు ఆర్యవైశ్యులు అందరూ కూడా రిషి మృతుదేనికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.




# హైవేపై దసరా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

కట్టంగూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త



65వ నెంబర్ జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపు భారీ ట్రాఫిక్ దృశ్య నియంత్రణకు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. దసరా పండుగ ముగియడంతో స్వస్థలాల కు వెళ్ళిన వారు తిరిగి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవ్వడంతో గత రెండు రోజులుగా హైవేపై హైదరాబాదు వైపు వాహనాల రద్దీ అధికమైంది. భారి సంఖ్యలో కార్లు, బస్సులు బారులు తీరి కనిపిస్తున్నాయి. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని కట్టంగూరు మండల పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం ఉత్పన్నం కాకుండా ఎస్సై రవీందర్ మండల పరిధిలోని పలు గ్రామాల వద్ద హైవేపై పోలీస్ సిబ్బందిని నియమించారు. ట్రాఫిక్ ను నియంత్రించేందుకుగాను ఆదివారం కట్టంగూరు మండల కేంద్రంలోని నల్గొండ క్రాస్ రోడ్డు, ముత్యాలమ్మ గూడెం, ఐటి పాముల గ్రామాల వద్ద ట్రాఫిక్ నిలిచిపోయే అవకాశం ఉన్నచోట్ల ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని నియమించి నిరంతరం పర్యవేక్షి స్తున్నారు. ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సిబ్బందిని నియమించి చర్యలు తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త,

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కట్టంగూర్ మండల కేంద్రంలో జరిగిన వివిధ శుభకార్యాల్లో పాల్గొని చిన్నారులను, నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొలుత రామచంద్రా పురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి జానయ్య కుమారుల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని దుగినవెల్లి చెందిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు కుమారుడి రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర గీత



కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడుసు శంకర్ రెడ్డి, ఎడ్ల పెద్ద రాములు, గద్దపాటి దానయ్య, చౌగోని రవి, పిన్నపురెడ్డి మధురెడ్డి, బుచ్చాల వెంకన్న, సోమగాని రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

డిండి,అక్టోబర్ 5, ప్రభాతవార్త,



డిండి (గుండ్లపల్లి) గ్రామానికి చెందిన వీరటి అంజనమ్మ మృతి చెందడంతో వారి కుటుంబానికి సహాయార్థంగా ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ (డిండి) వారు రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సైదులు, వావిళ్ల శ్రీను, బద్దెల వెంకటయ్య, పొలం ఆంజనేయులు, కామోజీ వెంకటేష్, గొడుగు కైలాబ్, వావిళ్ల వెంకటయ్య, వావిళ్ల కృష్ణయ్య, కొలువుల శ్రీను, గొడుగు మోహినయ్య, బల్మూరి అంజి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయ్య మృతి పట్ల సంతాపం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 05



నార్కెట్పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన బొబ్బలి చంద్రయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మండలం మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మేరెడ్డి రుద్రారెడ్డి,నడింపల్లి లింగయ్య, ఊదారి లింగయ్య, మెరుగు సత్తయ్య, గోగు సైదులు పాల్గొన్నారు.

# కొడుకు లేని లోటు ఎవరు తీర్చలేరు...

మాజీ చైర్మన్ రేగటి మల్లికార్జున్ రెడ్డి....



**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 05** నార్కెట్పల్లి మండలంలోని జువ్విగూడెం ప్రమాదవ శాత్తు ప్రాణాలు కోల్పోయిన నార్కట్పల్లి పట్టణానికి చెందిన నల్గొండ రిషి పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లి కార్జున్ రెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గుండె చప్పుళ్లతో మాట్లాడిన మల్లికార్జున్ రెడ్డి,కొడుకు లేని లోటు ఎవరు తీర్చలేరు అని ఆవేదన వ్యక్తం చేశారు.నేను కూడా నా కుమారుడిని కోల్పోయిన తండ్రిని... ఆ బాధ ఏమిటో నాకు తెలుసు" అంటూ కంటతడి పెట్టారు.మల్లికార్జున్ రెడ్డి, మాటలు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించాయి.కొడుకును కోల్పోయిన తండ్రి బాధను గుర్తు చేస్తూ అక్కడి వాతావరణం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. ఆయన వెంట పుల్లెంల ముత్తయ్య ప్రజ్ఞాపురం రామకృష్ణ సోమ సత్తిరెడ్డి

# ముగిసిన దసరా సెలవులు... హైవేపై వాహనాల రద్దీ

చిట్యాల రూరల్, అక్టోబర్ 05, ప్రభాతవార్త :

బతుకమ్మ, దసరా పండగకు సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు సెలవులు ముగియడంతో హైదరాబాద్ కు తిరుగుపయనమయ్యారు. దీంతో ఆదివారం విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ్లే రహదారిపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోవడంతో కిలోమీటర్ల మేర వాహనాలు బారులుతీరాయి. ఈక్రమంలో చిట్యాల పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండటంతో సర్వీస్ రోడ్డు మీదుగా ట్రాఫిక్ ను మళ్ళించారు. సర్వీస్ రోడ్డు ఇరుకుగా ఉండటంతో దారిపొడవునా రద్దీ కొనసాగడంతో వాహనాలు ఆగుతూ.. నెమ్మదిగా కదిలాయి. అదేవిధంగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కూడా వాహనాల రద్దీ కొనసాగింది. వాహనాలు నెమ్మదిగా వెళుతుండటంతో సుమారు రెండు కి.మీ పైగా వాహనాలు నిలిచిపోవడంతో అంతరాయం కలిగింది. పోలీసులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా భారీ గేట్లను ఏర్పాటు చేసి వాహనాలను క్రమబద్ధీకరించారు.



# బీమా ఉద్యోగుల పోరాట ఫలితమే జీఎస్టీ రద్దు

**ఐసిఈయు సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి డి.యస్.రఘు**

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబర్ 5,** బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (అఖిల భారత బీమా ఉద్యోగులు సంఘం) పోరాట ఫలితమే అని సంఘం సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డీ.ఎస్.రఘు అన్నారు. ఐసిఈయు నల్లగొండ 1, 2, ఎల్ఐసీ శాఖల సాధారణ సర్వసభ్య సమావేశం నల్లగొండ పట్టణంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కామ్రేడ్ డి.యస్. రఘు మాట్లాడుతూ ఎంపీలు, ఎమ్మెల్యేలను కలిసి బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞప్తులు ఇవ్వడంతోపాటు ఎన్నో ఆందోళనలు చేశామన్నారు. ఎల్ ఐసీలో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చే న్యూ లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 100!! యఫ్.డి.ఐ. పెంపుదలను ఉపసహరిం చుకోవాలని ఈ సందర్భంగా డి.ఎస్ రఘు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐసిఈయు డివిజన్ కోశాధికారి జావీద్, నల్లగొండ జిల్లా సంయుక్త కార్యదర్శి పెరుమాళ్ళ బాల స్వామి, డివిజన్ నాయకులు గడ్డం నవీన్ దాస్, బి.రాములు యాదవ్, బెల్లంకొండ కన్నయ్య, బ్రాంచ్ 1,2 అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న,



పోలె లింగయ్య, వేముల కృష్ణయ్య వేముల శ్రీను తదితరు లు పాల్గొన్నారు. బ్రాంచ్ మేనేజర్లు గౌరు శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వర్ రెడ్డి, ఎంతో శ్యాంబాబు, లియాఫీ నాయకులు నరేందర్ రెడ్డి, రావుల వీరయ్య, ఏఐఔ నాయకులు నలపరాజు సైదులు, దారం వెంకన్న, క్లియా ఏజెంట్లు నాయకులు బి.రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ వన్, టూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొప్పు వెంకన్న, ఏ.కరుణాకర్ రావు, కార్యదర్శులుగా ఐతగోని లక్ష్మీనారాయణ, సి.హెచ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## స్థానిక సంస్థలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో దృష్ట్యా పోలీస్ గ్రీవెన్స్ డే రద్దు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 5 :** స్థానిక సంస్థలు ఎన్నికలు జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రతి సోమవారం ఫిర్యాదులను సమర్పించే నిమిత్తం జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

# మానవతా స్పృహ కలిగిన ఆర్తి కవి బైరెడ్డి కృష్ణారెడ్డి

**నల్గొండ టౌన్ అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



ఆర్తి, ఆవేశం, మానవీయ స్పృహ తో కూడిన కవిత్వం తో బైరెడ్డి కృష్ణారెడ్డి రాసారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కె. కనకాచారి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సార్ స్కూల్లో జరిగిన బైరెడ్డి కృష్ణారెడ్డి ఆత్మీయ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనకాచారి మాటా డుతూ.. ఆర్తి కవిగా బైరెడ్డి కృష్ణారెడ్డి తెలుగు సాహిత్యంలో లబ్ద ప్రతిష్ఠుడు అన్నారు. ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం బైరెడ్డి కృష్ణారెడ్డికి కవిత్వంలో కీర్తి పురస్కారం ప్రకటించిన సందర్భంగా నల్లగొండ సాహిత్య సంస్థలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా ఆర్తి పేరుతో కవిత్వ సంపుటాలు వెలువరిస్తూ తనదైన ముద్ర వేశారన్నారు. మునాసు వెంకట్ మాట్లాడుతూ.. తన కవిత్వాన్ని తానే పదేపదే పునర్మూల్యాంకనం చేసుకుంటూ స్వచ్ఛమైన కవిత్వాన్ని వెలువరించిన కవి గా బైరెడ్డి కృష్ణారెడ్డిని అభివర్ణించారు. ఈ కార్య క్రమంలో డా. తండు కృష్ణ కౌండిన్య, కోమటి మధుసూదన్, మాదగాని శంకరయ్య, డాక్టర్ పగడాల నాగేందర్, ఎలికట్టె శంకర్రావు, డాక్టర్ హిమవంత రెడ్డి, బండారు శంకర్, సాగర్ల సత్తయ్య, భీమార్జున్ రెడ్డి, దాసరి శ్రీరాములు, డాక్టర్ మేక ఉమారెడ్డి, గంటెకంపు గణేష్, డా. ద్రైద రవి, సంధ్య, అంబటి వెంకన్న, దేవులపల్లి రామచంద్రయ్య, డాక్టర్ చింతోజు మల్లికార్జున చారి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో అలాయ్ బలాయ్ కార్యక్రమం





**చిట్యాల, అక్టోబర్ 05, ప్రభాతవార్త :** దసరా పండుగ సందర్భంగా చిట్యాల ఫ్రెండ్ ఆధ్వర్యంలో ఆదివారం అలాయ్‌బలాయ్ ఆత్మీయ ఆలింగనం వేడుక చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఉత్సాహంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురికి నిర్వాహకులు కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అలాయ్‌బలాయ్ కార్యక్రమాల ద్వారా ఒకరితో మరొకరికి మానవ సంబంధాలు మరింత బలపడతాయని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి యేటా అలాయ్‌బలాయ్ కార్యక్రమాలను నిర్వహించాలని, మరింత మంది పాల్గొనేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అభిప్రాయ పడ్డారు. చిట్యాల ఫ్రెండ్స్ తరపున పోకల దేవదాసు, మారగోని అంజ నేయులు, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్యగౌడ్, నారబోయిన శ్రీనువాస్, బొబ్బిలి రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీలు గుండెబోయిన సైదులు, ఎద్దులపురి క్రిష్ణ, లారీ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు పాటి నర్సిరెడ్డి, వైద్యుడు మూడ సుదర్శన్, మాజీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, కుకుడాల గోవర్ధన్, బహదూర్ సింగ్, జిట్ట బొందయ్య, బట్టు అయిలేష్, చికిలంమెట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీవేణు గోపాలస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 05, ప్రభాతవార్త :**





చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో కొలువైన శ్రీవేణుగోపాల స్వామి ఆలయ అష్టాదశ వార్షిక కళ్యాణమహోత్సవం నేటి నుండి రెండు రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు దేవాలయ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, అర్చకుడు అక్కినేపల్లి భీష్మాచార్యులు ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య పూజలతో బ్రహ్మోత్స వాలకు అంకురార్పణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేడు (6వ తేదీ సోమవారం) శ్రీవిశ్వక్సేనారాధన, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షా బంధనం, అఖండ జ్యోతిస్థాపన, యజ్ఞం, హోమము, నవ కళాశాభిషేకం, అలంకార దివ్య దర్శనం, మాధ్యాహ్నిక ఆరాధనతో పాటు ప్రత్యేకంగా ఆంజనేయ స్వామికి అభిషేకం, సింధూర లేపనం, ఆకుపూజలు, సాయంత్రం ప్రధాన ఆలయములో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, సాయం ఆరాధన దివ్య ప్రబంధ పారాయణం, శ్రీ సుదర్శన శతకహవనము, మూలమంత్ర మూర్తిమంత్ర, పంచసూక్త హోమము నివేదన, మంగళ శాసనము, చాత్తుర తీర్థప్రసాదగోష్టి నిర్వహించనున్నారు. ఈ నెల 7వ తేదీ మంగళవారం రోజున నిత్యపూజలు, శ్రీకృష్ణయాగము, మహ పూర్ణాహుతి, స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం కనుల పండువగా జరుగుతుంది. అనంతరం స్వామివారికి వడిబియ్యం పోసే కార్యక్రమం, అన్నప్రసాద వితరణ నిర్వహించబడును. సాయంత్రం స్వామి వారి ఊరేగింపు తర్వాత పవళింపు సేవలతో బ్రహ్మోత్స వాలు ముగుస్తాయని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు.

# హైవేపై ట్రాఫిక్ జామ్

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 05**

బతుకమ్మ దసరా పండుగలు నిర్వహించుకొని తెలంగాణ రాష్ట్రం చివరి గ్రామాల నుండి మరియు ఆంధ్రకు పండుగ సందర్భంగా వెళ్లిన ప్రజలు శుక్ర శని సెలవులు తోడు ఆదివారం సెలవు రావడంతో ఆదివార నాడు తిరుగు హైదరాబాదుకు తిరుగు ప్రయాణంలో నార్కట్పల్లి హైదరాబాద్ విజయ వాడ జాతీయ రహదారిపై మరియు అద్దంకి నార్కట్పల్లి రహదారిపై కార్లతో బస్సులతో లారీలతో పంతంగి టోల్గేట్ నుండి నార్కట్పల్లి గ్రామ శివారుల వరకు వాహనాలు నిలిచిపోయాయి ఇది తెలుసుకున్న నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, నార్కట్పల్లి ఎస్సై క్రాంత్ కుమార్, తమ సిబ్బందితో ఆదివారం సాయంత్రం నుండి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేశారు. వాహనదారులు అధికంగా రావడంతో జాతీయ రహదారిపై ఇబ్బందికరంగా మారింది. వాహనదారులు కొన్ని కిలోమీటర్లకు ప్రయాణాన్ని గంటల వ్యవధితో ప్రయాణించాల్సి వచ్చింది.



# ఈనెల 7న నార్కట్పల్లి బి.సి. సంఘం సమావేశం...

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 05**

ఈనెల 7వ తారీఖున నార్కట్పల్లి పట్టణ బీసీ సంఘం సమావేశం ఉదయం 10 గంటలకు ఐతరాజు యాదయ్య.ఇంటి ఆవరణలో ఉన్నదని బీసీ సంఘం నాయకులు చెన్నారావు సత్తయ్య, ప్రజ్ఞాపురం శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో బీసీల ఐక్యత గురించి, స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చ జరుగును. కావున నార్కెట్పల్లి పట్టణంలోని బీసీలందరూ ఈ సమావేశమునకు హాజరు కాగలరని వారు పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలి



బీబీనగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

డబ్బు, అధికారం కులం, మతం అన్ని రంగాల్లో పెత్తనం చెలాయిస్తున్న నేటి పరిస్థితుల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రభుత్వాలు మరింత నిబద్ధతతో అమలు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉన్నదని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరుముల్ల సుదర్శన్ పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయ పార్టీలు పేద, బడుగు బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తిస్తున్న నేపథ్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సి న అవసరం ఉంది అని అన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్లు కావస్తున్న నేటికీ సామాజిక అసమానతలు పోలేదని ఇంకా దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కుల నిర్మూలన జరగాలని అంబేద్కర్ కోరుకుంటే అందుకు వ్యతిరేకంగా కుల సంఘాలు పెరిగి బహుజనుల మధ్య గొడవలు జరుగుతున్నాయని అన్నారు. అధికారం కోసం కుల వ్యవస్థను పెంచి పోషించే ప్రయత్నాలు జరుగుతున్న ఈ పరిస్థితుల్లో అంబేద్కర్ ఆశయాలను మరింత నిబద్ధతతో అమలు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. యువత అంబేద్కర్ ఆశలను అనుసరించి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, మహనీయుల అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ల బాబు, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చిన్నగల్ల అశోక్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ భూషభాక మల్లేష్, ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షుడు గోపి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు చిన్నగల్ల లింగస్వామి, నాయకులు మంద పెంటయ్య, మంద ఉప్పలయ్య, చిన్నగల్ల గణేష్, కాడిగల్ల బసవయ్య, కాడిగల్ల రాములు, మంద శంకర్, మంద శ్రీశైలం, మంద భాస్కర్, బొడ్డు శివ బాబు, తోట మహేష్, బొడ్డు భాస్కర్, శివగల్ల రాజు, కాడిగల్ల లక్ష్మణ్, మంద నందు, మంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

భువనగిరి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



గడ్డం వెంకట స్వామి 96వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఘనంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి గడ్డం వెంకట స్వామి జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన రాజకీయ జీవితం పేదల పక్షాన, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం అంకితమైందని, నేటి తరాలు ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టుకోవాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ, గడ్డం వెంకట స్వామి తెలంగాణలోని రాజకీయ చరిత్రలో అపూర్వమైన ముద్ర వేశారని, ఆయన మార్గదర్శక స్ఫూర్తితో అధికారులు ప్రజాసేవలో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్

భువనగిరి రూరల్ అక్టోబర్ 05 ప్రభాతవార్త



:మాజీ కేంద్రమంత్రి తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి కేంద్ర మంత్రి, ఏఐసీసీ కీలక నేతగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నేత అని, సి డబ్ల్యూ సి సభ్యునిగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తీర్మానం చేయించి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించరని అన్నారు. ముఖ్యంగా పేద దళిత కార్మిక రంగంలో ఎనలేని సేవలు చేసి వారి గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేశారని, ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, చుక్క స్వామి, కొండపురం గణేష్, దేవరకొండ మహేష్, ఎండి షరీఫ్, నాయిని ప్రవీణ్ కుమార్, సాల్వేర్ ఉపేందర్, గ్యాస్ చిన్న ,డాకురి ప్రకాష్, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



మాడుగులపల్లి,అక్టోబర్ 05ప్రభాత వార్త

స్థానిక ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలని, గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమం మండల బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు గడ్డం వెంకటరెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ బీజేవైఎం జిల్లా నాయకులు కడియం సైదులు మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ, దారమల్ల నాగరాజు మండల నాయకులు బోలగాని ప్రభాకర్ గౌడ్ గుడుగుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

మిర్యాలగూడ. అక్టోబర్ 5 ప్రభాతవార్త

పట్టణంలోని షాబు నగర్ కాలనీకి చెందిన షేక్ ముజీబ్ (23)అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... కొబ్బరి బొండాల వ్యాపారం చేసే షేక్ ముజీబ్ ఈ నెల 1వ తేదీ రాత్రి ఇంట్లో వాగ్వాదం జరగ్గా ఇంటి నుండి బయటకి వెళ్ళిపోయాడు. బందుమిత్రుల ఇళ్లలో విచారించినా ఆచూకీ దొరకలేదని, భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9014555290, 8186989858 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా వన్ టౌన్ సిఐ నాగభూషణరావు, ఎస్సై సైదిరెడ్డిలు కోరారు.

భువనగిరి

వార్త

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

గుండాల , అక్టోబర్ 5 ప్రభాతవార్త:



రాబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం గుండాల మండల ప్రజలను కోరారు. ఆదివారం సిపిఎం గుండాల మండల కమిటీ సమావేశం బత్తిని బిక్షం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సిపిఎం తరపున ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిథ్యం వహించిన నాయకులు ఏలాంటి అవినీతికి తావులేకుండా సమగ్రాభివృద్దే ధ్యేయంగా పనిచేశారని గుర్తు చేశారు. గుండాల మండలంలో మెరుగైన విద్య, 24గంటల వైద్యం, రోడ్ల మరమ్మత్తులు, సాగునీరు, నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో సిపిఎం కార్యకర్తలు ముందుండి పని చేశారని తెలిపారు. కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుండాల మండల ప్రజలు డబ్బు, మద్యం, అమలు కాని హామీలకు మోసపోకుండా చెతన్యంతో ఆలోచించి నిరంతరం ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, యండి ఖలీల్, కొలిచెలిమ అబ్బయ్య, తూనం సైదులు పాల్గొన్నారు.

## మిల్లర్స్ నూతన కార్యవర్గానికి సన్మానం

వేములపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి మండలంలోని దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణాటక రమేష్ హాజరయ్యారు. నూతనంగా ఎంపికైన వారిని పూలమాలులతో శాలువులతో సన్మానించి అభినందించారు . ఈ కార్యక్రమంలో నూతన అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శులు భోగవల్లి వెంకటరమణ, చౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ల రామ శేఖర్, కోశాధికారి గందె రాము, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, వీరితోపాటు మరికొందరు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ యాజమాన్యం జె వి రమణ, చలమారెడ్డి, తిరుపతిరావు ,గోపి, సురేందర్, రవి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ బస్టాండ్ లో పెరిగిన ప్రయాణికుల రద్దీ

ఉప్పల్ కు అదనంగా 300 ఎక్స్ట్రా ట్రిప్పులు

రీజినల్ మేనేజర్ పర్యవేక్షణలో ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ఇతర అధికారులు

*అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*





:హనుమకొండ బస్టాండుకు దసరా తిరుగు ప్రయాణికుల రద్దీ మొదలైంది. దసరా పండుగకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి హనుమకొండ మరియు ఇతర ప్రాంతాలకు వచ్చిన దసరా ప్రయాణికులు దసరా సెలవులు అయిపోవడంతో తిరుగు ప్రయాణమయ్యారు. వరంగల్ జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి ప్రయాణికులు హనుమకొండ బస్టాండ్ కు వేలాది మంది రావడంతో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పర్యవేక్షణలో ట్రాఫిక్ రద్దీని క్లియర్ చేయడానికి ఇతర అధికారులు, సూపర్వైజర్లు కంట్రోలర్లు, సిబ్బంది సమాయత్తమై ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ప్రత్యేకంగా రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భాను కిరణ్, వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపో మేనేజర్లు, హన్మకొండ బస్ స్టేషన్ మాస్టర్ బస్టాండ్ లో రద్దీ ఉన్న పాయింట్ల వద్దకు బస్సులను పంపించి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం దగ్గరుండి రవాణా చేస్తున్నారు. రీజినల్ మేనేజర్ ప్రత్యేకంగా ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని, ప్రైవేట్ వాహనాల లో ప్రయాణించవద్దని, అందువలన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఆర్టీసీ బస్సులు ప్రయాణించి ఆర్టీసీ ఆదరించాలని, ప్రయాణ సదుపాయాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రీజినల్ మేనేజర్ అన్నారు. ట్రాఫిక్ క్లియరెన్స్ కొరకు ఉప్పల్ కు రెగ్యులర్ గా తిరుగుతున్న బస్సులతోపాటు రద్దీ దృష్ట్యా అదనంగా 300 ట్రిప్పులు ఉప్పల్ కు వేసామని రీజనల్ మేనేజర్ తెలియజేశారు. కార్యక్రమంలో వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, అసిస్టెంట్ మేనేజర్లు సంతోష్ కుమార్, భవాని, స్టేషన్ మాస్టర్ ఏపీ కుమార్ లతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

*ధిగొల్లపల్లి, ప్రభాతవార్త :*

మండలం లోని అగ్గిమల్ల గ్రామం లో బుదారపు దేవరాజం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గ్రామ పద్మశాలి సంఘం ఆద్వర్యం లో 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు.

## గురు బ్రహ్మ అవార్డ్ అందుకున్న సత్య ప్రకాశ్ రావు



*అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నయీం నగర్ ప్రాంతానికీ చెందిన సర్కార్ బడి పంతులు కూరపాటి సత్య ప్రకాశ్ రావు కరీంనగర్ కు చెందిన ( జి.ఆర్.ఎస్ గురువులు విద్యార్థులు పేరెంట్స్ ) ఇండియా అనే స్వచంద సంస్థ వారు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుబ్రహ్మ అవార్డు అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు గంగారపు మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రతీ సంవత్సరం 2 తెలుగు రాష్ట్రాలలో ఉపాధ్యాయ వృత్తి తో పాటు పలు సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తిస్తూ... వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సత్య ప్రకాశ్ రావు ఆపదలో ఉన్న వారికి ఇప్పటి వరకు 26 సార్లు రక్త దానం చేయడంతో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు. సత్య ప్రకాశ్ రావు కు అవార్డు రావడం పట్ల తెలంగాణ మున్నూరుకాపు సంఘం నాయకులు, బంధుమిత్రులు, స్నేహితులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రెండవ బాసరలో ఘనంగా శ్రీ సరస్వతి యజ్ఞము

*ధర్మసాగర్ అక్టోబర్ 5 (ప్రభాతవార్త):*



ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలో వాస్తు శిల్పి రామగిరి సోమలింగం సోమలక్ష్మి ్మ దంపతులచే నిర్మించబడి రెండవ బాసర క్షేత్రంగా విరాజిల్లబడుతున్న శ్రీ సరస్వతి మాత దేవాలయంలో ఆదివారం కీర్తి శేషులు అష్టకాల నరసింహా రామశర్మ చే నిర్మించబడిన శ్రీ సరస్వతీ క్షేత్రం అనంతసాగర్ సిద్దిపేట జిల్లా ఆయన కుమారుడు అష్టకాల విద్యా మనోహర శర్మ అధ్యక్షతన శ్రీ సరస్వతి 510 వ యగ్నము నాగరాజ శర్మ శ్రీధర శర్మ అయ్యగార్ల పౌరహిత్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ యజ్ఞానికి యజ్ఞకర్తలుగా జనగామ జిల్లా తరిగొప్పుల గ్రామానికి చెందిన జీడిగ అరుణ కృష్ణమూర్తి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా అష్టాకాల విద్యా మనోహర శర్మ మాట్లాడుతూ తమ తండ్రికి సరస్వతి దేవి కలలో కనిపించి క్షేత్రం నిర్మించాలని సూచించిందని అనువైన స్థలమును పరిశీలించి శ్రీ సరస్వతి క్షేత్రమును సిద్దిపేట జిల్లాలోని అనంతసాగర్ లో నిర్మించారని అప్పటినుండి ప్రతి సంవత్సరము దాదాపు 30 సంవత్సరాలుగా శ్రీ సరస్వతి క్షేత్ర యజ్ఞం రాష్ట్రంలోని పలు హిందూ దేవాలయాలలో ధర్మకర్తల కోరిక మేరకు శ్రీ సరస్వతి యగ్నాలు నిర్వహిస్తున్నారని నా తండ్రి తదానంతరం ఆ బాధ్యతను నేను తీసుకొని చేస్తున్నానని చెప్పారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే సరస్వతి మాత క్షేత్ర అభివృద్ధి అంతా భక్తుల వల్లనే సాధ్యమైందని అన్నారు. ఈ యజ్ఞంలో రాయగూడెం సరస్వతి మాత దేవాలయ అర్చకులు ఎర్రోజు వీరన్న చారి విక్రమాచారి ఎదులాపురం నరేంద్రచారి సోమేశ్వర ఆలయ అర్చకులు రామ బ్రహ్మచారీ వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం సోమలక్ష్మి ్మ దంపతుల కుమారుడు పుష్పక్ తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు పాల్గొన్నారు. శ్రీ సరస్వతీ మాత కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు.

## ఆర్టీసీ అమరుల సాక్షిగా సేవ్ ఆర్టిసి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి హెచ్ ఆర్ చందర్ పిలుపు

*అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:గత ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సంరక్షణ కోసం 55 రోజుల పోరాటం 34 మంది బలిదానాలు అయినా చెల్లించని నియంత పాలన. సమ్మె కార్మికుని హక్కు అలాంటి సమ్మెను విచ్చిన్నం చేయడానికి రకరకాల ఎత్తుగడలు చేసినా కూడా బెదర కుండా అదరకుండా అలుపెరగని పోరాటం చేసి దేశ చరిత్రలోనే చరిత్రాత్మకమైన సమ్మె తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో కార్మిక వర్గం పిడికిలెత్తి ప్రభుత్వం మెడలు వంచి సాధించిన గొప్ప విజయం. అట్టి పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల స్మరించుకుంటూ వారికి విప్లవ అభివందనాలు తెలియజేస్తూ భవిష్యత్తులో వారి ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ మరో పోరాటానికి సిద్ధం కావాలని ఈ సేవ్ ఆర్టీసీ నినాదంతో సంఘాల కు అతీతంగా పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తూ జోహార్ అమరవీరులకు అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రామ్ చందర్ పిలుపునిచ్చారు.

## కరాటే వరల్డ్ రికార్డ్ లో విజేతలు నిలిచిన విద్యార్థులు

*అక్టోబర్ 5 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*



ఉమ్మడి వరంగల్ పట్టణానికి చెందిన కియో జపాన్ ఫోటోకాన్ కరాటే ఉమ్మడి వరంగల్ అసోసియేషన్, వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐ.రామ్మోహన్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది. కరాటేలో వరల్డ్ రికార్డుగా చెప్పుకునే కరాటే వరల్డ్ రికార్డ్ లో ఆయన స్థానం సంపాదించారు. అక్టోబర్ 5వ తేదీన చెన్నైలోని తాంబరంలోని స్వీట్ కాలేజ్‌లో ప్రపంచ కరాటే మా స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో 5 వేల మంది కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. ఇందులో ఐ.రామ్మోహన్ రెడ్డి వద్ద శిక్షణ పొందిన ఐదుగురు కరాటే విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం హన్మకొండ జిల్లా, కాజిపేట్ దర్గాకు చెందిన కరాటే వరల్డ్ రికార్డ్ లో డి.శ్రావ్యశ్రీ, ఎన్.మహాలక్ష్మి ్మ, డి.పునీత్ శ్రీరాజ్.విజేతలు నిలిచారు. ఈ క్రమంలోనే కరాటేను వృత్తిగా భావించి కరాటేలో ఎంతోమందికి శిక్షణ ఇస్తున్న ఐ.రామ్మోహన్ రెడ్డి కరాటే వరల్డ్ రికార్డులో స్థానం కలిగినందుకు అభినందనలు వ్యక్తం చేశారు. తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వేలాది మందియువతి, యువకులకు కరాటేలో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కరాటే వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించిన ఐ.రామ్మోహన్ రెడ్డి మాస్టర్ కు విద్యార్థులకు, పలువురు అభినందించారు

## యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో డిబిఎస్ క్లినిక్

*అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



;పార్కిన్సన్ వ్యాధి (వనుకుడు వ్యాధి) ప్రపంచంలో అత్యంత సాధారణ న్యూరో జనరేటివ్ వ్యాధి. ఇది మన భారత దేశంలో ప్రతి ఒక్క లక్ష జనాభాలో 42 నుండి 60 శాతం ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు బిపి, షుగర్ లాగా జీవితాంతం ఉంటుంది. ఈ సమయములో యు ఎస్ ఎఫ్ డి ఏ మరియు డి జి సి ఐ ప్రయాణం పొందిన ఏకైక చికిత్స ( డీప్ బ్రెయిన్ స్టిములేషన్) ఈ డిబిఎస్. ఈ వ్యాధి లక్షణాలు సమర్థవంతంగా తగ్గించవచ్చును. డిబిఎస్ 30 సంవత్సరాల పాటు ఉపయోగించబడింది, మరియు జీవన పరిణామాలు మెరుగుపరచడంలో అద్భుత ఫలితాలు చూపిస్తుంది. ఇది మెదడులో నిర్దిష్ట భాగంలో ఎలక్ట్రాడా అమర్చడం మరియు వాటిని చాతిలోని చిన్న పరికరానికి కనెక్ట్ చేయడం ద్వారా చేసే ప్రక్రియ హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో పార్కిన్సన్ వ్యాధి మరియు చలన రుగ్మతల డైరెక్టర్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ రూపం పార్గహిన్, మరియు సీనియర్ క్లినికల్ డైరెక్టర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ రాజేష్ అలుగోలు, మరియు రిజిస్టర్ డాక్టర్ వి వి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీం చేత చలన రుగ్మతల వ్యాధుల కొరకు సంప్రదించవచ్చును. డీబీఎస్ ద్వారా పార్కున్సన్ రోగుల జీవిత పరిమాణాలను మెరుగుపరచవచ్చు. . భారతదేశంలోని అతిపెద్ద వైద్య సదుపాయము లో ఒకటిగా భావిస్తూ తెలంగాణలోని హైదరాబాదులో 4000 వేల పడకల సామర్థంలో 20 లక్షల చదరపు అడుగుల విస్తరణములో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ తో పాటుగా సాయి వెంకట్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

*అక్టోబర్ 5 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

వర్ధన్నపేట నియోజకవర్గం టేకులగూడెం గ్రామంలోఏఐసిసి ఇన్చార్జ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఓట్ చోరీ కి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా, టేకులగూడెంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్‌కార్పొరేషన్, చైర్మన్, జంగా. రాఘవరెడ్డి, పాల ్గొని, మాట్లాడుతూ, బిజెపి, ఇసి మధ్య కుమ్మక్కు ద్వారాఎన్నికలలో "భారీ నేరపూరిత మోసం"జరిగిందని రాహుల్ గాంధీ చేసిపేలుడుఎ ాదనలనుపునరుద్ఘాటించే వీడియో కూడా ఉంది. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో జరిగివిశ్లేషణను ఆయఉదప ారించారు. అది "రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరం" అన్నారు. అని ప్రజలకుతెలియపరిచారు. ఈ పోర్టల్లో ఓటు మన ప్రజాస్వామ్యానికి పునాది అని చెప్పే సందేశం కూడా ఉంది, కానీ దానిపై "ఎన్నికల కమిషన్ సహకారంతో బిజెపి క్రమబద్ధమైన దాడి"జరిగింది. ఓట్ చోరీ కి పాల్పడి కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చింది అన్నారు. బిజెపి ఎలా ఓట్ చోరీ చేసిందో ప్రజలకుతెలియపరిచారు. ప్రతి గ్రామం నుంచి వందల పైగా సంతకాల సేకరించాలి. రానున్న ఎలక్షన్ లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే ప్రధాన లక్ష ్యం అని జంగా. రాఘవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్

# కంకర వేస్తున్నారు రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తున్నారు

## ఇక్కట్లకు గురవుతున్న స్థానిక ప్రజలు





*నేరేడుచర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్ల నిర్మాణంలో కంకర వేసి నెలల తరబడి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు, స్థానిక మిర్యాలగూడ రోడ్డు నుండి జాన్ పహాడ్ రోడ్డు బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా కంకర తో నిర్మించి నెలలు గడుస్తున్నప్పటికీ తారు రోడ్డు నిర్మించకపోవడంతో వాహన చోదకులు స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, రహదారి మొత్తం కంకర మయంగా ఉండడంతో ద్విచక్ర వాహన దారులు ప్రమాదానికి గురవుతామని ఆందోళన చెందుతున్నారు, పాదచారులు నడవలేని పరిస్థితిలో ఉన్నారు, ఈ విషయంపై పలుమార్లు పలు దినపత్రికల్లో వార్తలు ప్రచురించినప్పటికీ ఉన్నతాధికారులు స్పందించడం లేదు, దీనికి తోడుగా ఇటీవల జాన్ పహాడ్ రోడ్డు నుండి హుజూర్ నగర్ రోడ్డు బైపాస్ రోడ్డు కూడా కంకర వేసి కారు నిర్మించకపోవడంతో యధావిధిగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, నెలల తరబడి కంకర వేసి ఉన్న రహదారితో ఇబ్బందులు పడుతుండగా ప్రస్తుతం మరొక బైపాస్ రోడ్డు కూడా అదే విధంగా కంకర వేసి తారు రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తుండడంతో ఒక రహదారి నుండి మరొక రహదారి కూడా చేరడంతో ప్రజల ఇబ్బందులు కూడా రెట్టింపు అయ్యాయి, తారు రోడ్డు నిర్మాణం చేపట్టినప్పుడే రహదారిపై కంకర వేసి ఉండాలని నిర్మాణంలో జాపకం జరిగినప్పుడు కంకర ఎందుకు వేశారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు, సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ రెండు బైపాస్ రోడ్డులలో త్వరితగతిన తారు రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకొని స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు




## దొంతగాని సోమయ్య గౌడ్ మృతి

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :*



దొంతగాని సోమయ్య గౌడ్ మృతి గౌడ సమాజానికి తీరని లోటు అని గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం గుండెపోటుతో మరణించిన 17 వ వార్డ్ కు చెందిన దొంతగాని సోమయ్య గౌడ్ పార్థివ దేహం పై పూలమాల లు వేసి నివాళులర్పించిన అనం తరం ఆయన మాట్లాడుతూ మృధుస్వభావి అందరికి అందు బాటులో వుండే వ్యక్తి సోమయ్య గౌడ్ అకాల మరణం బాధకరమ న్నారు. దివంగత సోమయ్య గౌడ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సొసైటీ కమిటీ సభ్యులు దొంత గాని వెంకటేష్ ఐల వెంకన్న గౌడ్ దొంతగాని శ్రీనివాస్, బత్తిని శ్రీని వాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## దొంతగాని సోములు మృతికి సంతాపం

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దొంతగాని సోములు ఆదివారం గుండె పోటుతో మృతి చెందారు. సోములు మృతదేహంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. సోముల ఆశయ సాధనకు కృషిచేయాలని నాయకులు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంక టేశ్వర్లు గౌడ్, పట్టణ అధ్య క్షులు కొమ్మగాని వెంకటే శ్వర్లు గౌడ్, టీ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి, పోలగాని సురేష్ గౌడ్ గుండెబోయిన వెంకన్న యాదవ్ తదితరు లు పాల్గొన్నారు

## విజేతలకు బహుమతులు అందజేత



*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 5,ప్రభాతవార్త:*

దసరా పండుగ సందర్భంగా మండలంలోని గోపాలపురం గ్రామంలో శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి లో నిర్వహించిన కబడ్డీ, క్రికెట్ ఆటలు పోటీలలో విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలో శ్రీ హనుమాన్ యూత్ మొదటి బహుమతి,శ్రీ రామ్ యూత్ రెండవ బహుమతి గెలుచుకోన్నట్లు నిర్వాహకులు తెలిపారు . అదేవిధంగా క్రికెట్ పోటీలో అంబేద్కర్ యూత్ మొదటి బహుమతి,శ్రీ హనుమాన్ యూత్ రెండవ బహుమతి గెలుచుకోన్నారు.. కబడ్డీ, క్రికెట్ పోటీలకు ప్రైజ్ మనీ అందించి సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదులు ,పస్తం హుస్సేన్, కాల్వ వీరేశ్వరావు , చీకూరి వెంకటనారాయణ ,చీకూరి రాజారావు,చీకూరి అంజయ్య లను ఘనంగా సన్మానించారు.క్రీడలకు ఎంపైర్ గా వ్యవహరించిన సురభి సాయి ,గ్రామ పెద్దలకు, యువకులకు హనుమాన్ యూత్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## 6 లక్షలతో భవిత కేంద్రం భవన నిర్మాణం

*నేరేడుచర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని చింతబండ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర్వ శిక్ష అభియాన్ నిధుల నుండి ఆరు లక్షల రూపాయలతో మానసిక వికలాంగుల విద్యార్థుల శిక్షణ కోసం భవిత కేంద్రం భవననిర్మాణపనులు జరుగుతున్నాయి, ఈ భవన నిర్మాణం పూర్తయి తే మానసికంగా అలసిపోయిన, ఆలోచన సామర్థం తగ్గిన, మానసిక శక్తిని కోల్పోయిన విద్యార్థుల మానసిక అభివృద్ధికి దోహదపడుతుంది, ఇప్పటికే ఈ పాఠశాలలో 10 మంది మానసిక వికలాంగ విద్యార్థులు నమోదైనట్లు వీరికి ఒక ఫిజియో థెరపీ ఉపాధ్యాయుడు, బోధన ఉపాధ్యాయుడు నియమితులైనట్లు మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి తెలిపారు, భవన నిర్మాణం పూర్తయితే ఈ భవనంలోనే విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు, అవసరమైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## పారెల్లి లక్ష్మి మృతి తీరనిలోటు




*గరిడేపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు పారెల్లి లక్ష్మ్మ మృతి ఈ ప్రాంత ఉద్యమానికి తీరనిలోటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పారిల్లి లక్ష్మ్మ సంతాప సభను ఆదివారం నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ రంగాపురంలో పారెల్లి లక్ష్మ్మ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూనే మహిళా సంఘం నాయకురాలుగా చురుకైన పాత్ర పోషించిందని తెలిపారు. సమాజ మార్పు కోసం జరిగే ఉద్యమాలలో నేను సైతం అంటూ తన వంతు పాత్రను పోషించిందని వారు తెలిపారు. ప్రజా సమస్యల పోరాటాలలో ముందుంటూ మానవత్వం మూర్తిభవించిన ఒక మంచి వ్యక్తిగా పారేల్లి లక్ష్మ్మ గుర్తింపు పొందారని తెలిపారు. పారెల్లి లక్ష్మ్మ లాంటి వ్యక్తిత్వం ఉన్నవారు సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తారని అటువంటి మంచి మనసు కలిగిన లక్ష్మ్మ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమైన విషయమని వారు తెలిపారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల వారు సంతాపం తెలిపారు. ఆరెల్లి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, పారెల్లి నాగయ్య, నరసింహారావు, పోటు దుర్గారావు, వెంకటేశ్వరరావు, సంతోష, లక్ష్మ్మ, మల్లమ్మ, కనకారావు, అబ్రహం, రవి, గోపాల్ రావు, అర్జున్ రావు, నాగేష్, కిషోర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ప్రసన్న కుమారి




*గరిడేపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని కడపలో ఉన్న గ్లోబల్ జ్ఞాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రసన్నకుమారి ఎంపికయ్యారు. మొత్తం 1390 దరఖాస్తులు రాగా వాటి నుంచి తుది జాబితాకు 20 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. వారిలో జూలీ ఎంపిక చేసిన టాప్ 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులలో డాక్టర్ జె ప్రసన్నకుమారి కూడా ఉండటం విశేషం. ఆమె అందించిన ఆవిష్కరణాత్మక బోధన విధానాలు, విద్య నాయకత్వం, విద్యార్థి కేంద్రీక అభ్యాసం పై కట్టుబాటు కారణంగా ఈ గుర్తింపు లభించినట్లు ఆమె వివరించారు. అవార్డు తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్ లతో పాటు జిల్లా విద్య వర్గాలకు గర్వకారణమని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలువురు డాక్టర్ జె ప్రసన్నకుమార్ కి అభినందనలు తెలిపారు.

## డిఎస్ పి గా ఎంపికైన రాహుల్‌కు ఘన సన్మానం



*నేరేడుచర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త,*

ఇటీవల నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో డి.ఎస్.పి.గా ఎంపికైన దాసరి శ్రీనివాస్, సరితల కుమారుడు దాసరి రాహుల్ కు ఆదివారం నేరడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూచిన్న వయసులోనే గ్రూప్-1 లో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గొప్ప విషయమని,రాహుల్ పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యసాధనకు ప్రతీక. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోని లక్ష్యాలను చేరుకోవాలని అని అన్నారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్ లు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ , కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు,చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, కొప్పుల రంగారెడ్డి, రావులపల్లి ప్రసాద్, మాజీ అధ్యక్షులుసుంకర క్రాంతి కుమార్,కందిబండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, శంకరాచారి, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, చింతమల్ల సైదులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

**బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. తుంగ బాలు**

**రాజాపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

రానున్న స్థానికసంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో బిఆరెస్ పార్టీ మండల, గ్రామముఖ్య నాయకులతో బి.ఆర్.ఎస్.వి.రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.తుంగ బాలు మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని,గ్రామస్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని నాయకులకు సూచించారు.తెలంగాణలో యువత, విద్యార్థులు,రైతులు,మహిళలు,కార్మికులు అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వంప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆరెస్ పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేసి, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజాపేట మండలం పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్



గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజుగౌడ్ ,రామిండ్ల నరేందర్,పల్లె ప్రవీణ్‌గౌడ్,కటకం పెద్ద వెంకటేష్, కటకం చిన్న వెంకటేష్, కటకం స్వామి, పులి శ్రీకాంత్,నల్ల అశోక్,డొంకేనా మహేందర్,కలకుంట్ల పోచయ్య, కటకం నాగభూషణ్, మిట్ట వేణు పార్టీ గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గా జీవిలికపల్లి వెంకటేష్

**మోటకొండూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



మోటకొండూర్ యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరిసంఘం యువజన విభాగం కమిటీని ఆదివారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు గా మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన జీవిలికపల్లి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి గోపాల్,దరిపెల్లి ప్రవీణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కుమ్మరిసంఘం యువజన విభాగం సభ్యులను ఒక్కతాటిపై కుమ్మరిసంఘం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు యువతకు అవకాశం కల్పించాలని అన్నారు.కుమ్మరులను బిసి బి నుండి బిసి ఎ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.యువత అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో యువతకు అవకాశమున్నచోట ప్రాధాన్యత కల్పించాలని సూచించారు.

## కుమ్మరి సంఘం యూత్ జిల్లా ప్రధానకార్యదర్శిగా మహేష్ ఎన్నిక

**తుర్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



కుమ్మరిసంఘం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన జాగిల్లపురం మహేష్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి గోపాల్,దరిపెల్లి ప్రవీణ్ కుమారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.కుమ్మరి సంఘం యువజన విభాగం సభ్యులను ఒక్కతాటిపైకితెచ్చి కుమ్మరి సంఘం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కుమ్మరులను బీసీ బీ నుండి బీసీఏలో మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.యువత అన్ని రంగాల్లో ఎదుగుతూనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో అవకాశం ఉన్నచోట యువత పోటీలోకి దిగాలని అన్నారు.

## జన్మదినం సందర్భంగా భరత్ కు తీన్మార్ మల్లన్న సన్మానం

**రాజాపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసులో పాండవుల భరత్‌గౌడ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా ఆదివారం మల్లన్న శాలువాకప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువనాయకులు బైరబోయిన మురళి ముదిరాజ్, రమేష్ లున్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కన్వీనర్‌గా పుల్లూరి రవి నియామకం

**ఆలేరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ ఎమ్మార్పియస్ నూతన కన్వీనర్‌గా పుల్లూరి రవి కుమార్ మాదిగను నియమించినట్లు జిల్లా ఎమ్మార్పియస్ అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ తెలిపారు.ఆలేరు పట్టణంలో మండల కన్వీనర్ కందుల నర్సింగ్‌రావు అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పియస్ కార్యకర్తల సమావేశం నిర్వహించరు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ,జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ,జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ సూచనల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కొత్త శాఖలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా ఆలేరు పట్టణ కన్వీనర్‌గా పుల్లూరి రవిని,కో-కన్వీనర్లుగా పర్రె దయాకర్ మాదిగ, రామగాళ్ల భాస్కర్‌మాదిగ,గజ్జెల్లి నర్సింహులు మాదిగలను నియమించినట్లు తెలిపారు. కొత్త కన్వీనర్ పుల్లూరి రవి మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సంస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను అని అన్నారు. కార్యక్రమంలో జాలపు సిద్దారెడ్డి,వినోద్ మాదిగ,భిక్షపతి మాదిగ,కరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

**మోటకొండూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



మోటకొండూర్ రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీధర్‌బాబు ఆదేశాల అనుసారం ఆదివారం సాయంత్రం సైబర్‌నేరాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో సైకిల్‌పై పెట్రోలింగ్ చేస్తూ మండల కేంద్రంలో కాలనీలలో తిరుగుతూ ప్రజలకు చైతన్య పరుస్తూ ప్రజలందరికీ చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు.సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు.మల్టీలెవల్ మార్కెటింగ్,ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్‌మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు.మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు.అప్రమత్తంగా ఉంటేనే నష్టంజరగదన్నారు.అత్యవసర సమయంలో100 అలాంటి ద్వారా సమాచారం ఇవ్వాలని అలాగే నేర నియంత్రణకు ప్రజల యొక్క సహాయ సహకారాలు వారి నుంచి సమాచారం అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి లతీఫ్, బచ్చ శ్రీశైలం,బోట్ల నరసింహ,భూమండ్ల రవీందర్, రేగు మల్లయ్య,గ్రామస్తులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

## యూ.కే.టి.ఎ. ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవం

**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 05 ,ప్రభాతవార్త:**




యూ. కే. టి. ఎ. ఆధ్వర్యంలో లక్ష్మీనృసింహస్వామి వారి కల్యాణ మహోత్సవం ఆదివారం జరిగింది.అందులో భాగంగా మొదటి రోజు లండన్ నగరంలోని మిల్టన్‌కిన్స్ ప్రాంతంలో స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరుపుకొని,ఆదివారం శ్రీస్వామివారి కల్యాణోత్సవము వేల్స్‌నందు కార్డిఫ్ నగరంలో కార్డిఫ్హిందూ కల్చరల్ అసోసియేషన్లో శ్రీ స్వామివారి సుప్రభాత సేవతో ప్రారంభమై తదుపరి ఆరాధన,బాల భోగము,అర్చన జరుపుకొని శ్రీస్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూ.కే.టి.ఎ.చైర్మన్ సత్య ప్రసాద్ కిల్లి, దేవస్థానం అనువంశిక ధర్మకర్త భాస్కరని నరసింహమూర్తి,డాక్టర్ వెలగపూడి బాపూజీ రావు, అన్నపూర్ణ శ్రీనివాస్ లు పుర ప్రముఖులు అనేకమంది శ్రీ స్వామివారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి దంపతులు

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ మర్యాదలతో అధికారులు,అర్చకులు స్వాగతం పలుకగా ప్రధానాలయంలో స్వయంభుల దర్శనం చేసుకున్నారు.గోత్రనామార్చనలు సువర్ణ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆలయం ముఖ



మండపంలో డిజిపి దంపతులకు ప్రధాన అర్చకులు, అర్చక బృందం వేద ఆశీర్వచనం చేసి శ్రీస్వామివారి అభిషేకలడ్డు ప్రసాదాన్ని అందజేశారు. డీజీపీ వెంట కలెక్టర్ హనుమంతరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వేడెక్కిన రాజకీయం

**అభ్యర్థుల ఎంపికలో నాయకులు మండలంలోని జెడ్పీటీసీలుగా మూడు పేర్లు ఖరారు చేయాలని ఎమ్మెల్యే ఆదేశం.**

*తిరుమలగిరి అక్టోబర్ 5 ప్రభాతవార్త*

నియోజకవర్గం లోని తొమ్మిది మండలాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి వారి మండలాలలో జడ్పిటిసిలుగా మండలానికి మూడు పేర్లను తరాలు చేసి తీసుకురావాలని చెప్పడంతో ఆయా మండలాల నాయకులు మండలానికి మూడు పేర్ల చొప్పున ఎమ్మెల్యే సామేలుకు సమర్పించారు ఆ పేర్లను జిల్లా రాష్ట్ర కమిటీలకు పంపడం జరుగుతుందని వారు అన్నారు ఈ మూడు పేర్లు నుండి జెడ్పీటీసీలుగా ఒక్క పేరును ఖరారు చేసి అధిష్టానం మనకు పంపించడం జరుగుతుందని అధిష్టానం నిర్ణయం మేరకు మన మండల నాయకులు ఎలాంటి భేదాభిప్రాయం లేకుండా సమన్వయముతో ముందుకు పోయి జరగబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి ఎగరవేయాలని నాయకులకు దిశా దశ నిర్దేశ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం ఈ లిస్టు అనంతరం ఎంపీటీసీలను కూడా ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులలో చర్చగా మారింది కాంగ్రెస్లో ఇప్పటికే కొత్త పాత అనే రగడ జరుగుతున్నప్పటికీ ఎమ్మెల్యే మాత్రం అందరిని సమయం చేసి అందరూ కలిసికట్టుగా ఉండి అధిష్టానం ఏర్పాటుచేసిన అభ్యర్థికి మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులకు చెప్పినట్లు విశ్వాసం వర్గాల ద్వారా తెలుస్తుంది కాంగ్రెస్ పార్టీలో సమయంతో ఉండి పార్టీకి మద్దతు పలికిన నాయకులకు సమయం వచ్చినప్పుడు పార్టీ గుర్తించి ఏదో విధంగా పదవులు వస్తాయని ఇప్పుడు రానివారు నిరాశ పడరాదని నాయకులకు ఎమ్మెల్యే మాట్లాడినట్లు తెలుస్తుంది ఏది ఏమైనా స్థానిక సంస్థల్లో మాత్రం 9 కి 9 జెడ్పిటిసిలు తొమ్మిదికి తొమ్మిది ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీ నాయకులే కైవసం చేసుకోవాలని నాయకులకు గట్టిగా చెప్పినట్లు సమాచారం.

# సూర్యాపేట వార్త



## ఆయుష్మాన్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

*తిరుమలగిరి అక్టోబర్ 5 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో గల ఆయుష్మాన్ పాలి క్లినిక్ నందు ఆయుష్మాన్ పాలి క్లినిక్ హనంకొండ అజారే హాస్పిటల్ సౌజన్యంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది అవసరార్థులు పరీక్షలు చేసుకుని వారి యొక్క ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు ఒక్కొక్క పేషెంట్ కి సుమారు పదివేల రూపాయల విలువగల పరీక్షలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు అవసరం ఉన్నవారికి తగిన పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ప్రారంభించగా కార్యక్రమంలో డాక్టర్లు డాక్టర్ మాచర్ల బిక్షపతి జనరల్ మెడిసిన్, డాక్టర్ అభిలాష్ ఆర్థోపెడిషియన్,డాక్టర్ వివేక్ కార్డియాలజిస్ట్ తదితరులు పాల్గొని డయాబెటిస్ మోకాలు నొప్పులు కీళ్లవాతం,2డి ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు,ఉచిత చేసి వైద్య సేవలను అందించారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ హాస్పిటల్ సేవలను కొనియాడారు. రాబోయే కాలంలో కూడా ఇలాంటి మంచి శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరగా యాజమాన్యం స్పందించి తప్పనిసరిగా నెలకొకసారి ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## కన్నుల పండువగా దుర్గ మాత శోభ యాత్ర

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 05(ప్రభాత వార్త)*



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా ఆలయ మండప సన్నిధానంలో ప్రతిష్టించిన కనక దుర్గ మాత శోభయాత్ర కన్నుల పండువగా కోలాట నృత్యలతో ఊరిగింపులతో ఘనంగా జరిపారు. ఊరిలోని ప్రజలు అమ్మవారికి నీళ్లు అరబోస్తూ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్బంగా నిమజ్జనం శాంతియుత వాతావరణములో జరిగేలా యస్ ఐ ఈటా సైదులు మరియు పోలీసు సిబ్బంది ఏర్పాట్లు చేశారు. కమిటీ సభ్యులు, మాలదారులు కుంకుమ ప్రసాదాలు పంచారు. నవరాత్రి ఉత్సవాలు ఇంత ఘనంగా జరగడానికి సహకరించిన విగ్రహ ధాత జిల్లా ముదిరాజ్ నాయకులు లింగంపల్లి సైదులు దంపతులు, సెంట్రింగ్ ధాత మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి శ్రీను ముదిరాజ్,చీరల ధాత వైష్ణవి చికెన్ షాప్ అధినేత మల్లెబోయిన యాదగిరి,ముగ్గు దాతలకు ఘనంగా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ మహోత్సవంలో సాయిని మనోహర్ ముదిరాజ్, జిన్నే అశ్విన్ ముదిరాజ్,ఈద కోటిప్రసాద్ ముదిరాజ్,సాయిని శ్రీకాంత్, సాయిని మాధవ్,కనుకు సాయి, శ్రీరాముల సాయి, ధావుల నాగరాజు, బర్పటి కళ్యాణ్,యం సాయి,సాయిని గణేష్ వివిధ పార్టీల ముఖ్య నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు భక్తి భావంతో పాల్గొని విజయవంతం చేశారు

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

*సూర్యాపేట, అక్టోబర్ 05, ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ,జడ్పిటిసి ,ఎంపిటిసి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న కారణంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ఫిర్యాదులను సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



*తిరుమలగిరి అక్టోబర్ 5 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని నవరాత్రులు పూజలు అందుకున్న అనంతరం ఆదివారం నాడు ఘనంగా శోభాయాత్రగా తీసుకెళ్లి పాత గ్రామం చెరువులో నిమర్జనం చేశారు. భక్తులు కోలాహలంగా డప్పు కళాకారుల చేత నృత్యాలు మహిళలు కోలాటాలతో కోలాహలంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా కోలాటాలతో ఊరేగింపుతో అమ్మవారిని జై దుర్గా మాత జై అంటూ నినాదాలతో అమ్మవారిని రథయాత్రలో ఊరేగింపుతో తీసుకెళ్లారు అనంతరం పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. రాపాక సోమేష్. దొడ్డ రమేష్ కందుకూరి అంబేద్కర్ కిరణ్ నవీన్ చారి చిట్టిబాబు హరీష్ మసీద్ రాకేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*.నూతనకల్.. అక్టోబర్ 05 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఆటో యూనియన్ మిత్రుడు కూసు నాగరాజు అకాల మరణం చెందారు.కాగా మృతుని కుటుంబ సభ్యులకు ఆటో యూనియన్ మిత్రులంతా కలిసి ఆదివారం వారి కుటుంబానికి 20000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు కుటుంబానికి భరోసాగా మేమున్నామంటూ మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల ఆటో యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఏ ఎస్ ఓ గా ఉద్యోగం సాధించిన మల్కాపురంకు వాసికి ఘన సన్మానం



*చౌటుప్పల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త.*

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో ఏ ఎస్ ఓ గా ఉద్యోగం సాధించిదండు మల్కాపురంకు చెందిన కంచర్ల రాజశేఖర్ రెడ్డి ని ఆదివారం అథోల్ మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, దేవాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అందరూ కలిసి సన్మానించి చిలుకూరు అభినందించడం మల్లారెడ్డి, ఈఓ మోహన్ బాబుదేవస్థాన ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్ , చిట్టెంపల్లి జంగయ్య , అత్తాపురం అంజిరెడ్డి , కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి , ఎలువర్తి రవీందర్ , గుండ్ల అశోక్ , ఎల్లంకి రమేష్ చారి , సంగం యాదమ్మ మల్లేష్ , పకీరు గణేష్ రెడ్డి , చేపూరి మహేష్ , ఈడుదుల పరమేష్ యాదవ్ , పబ్బు కిరణ్ గౌడ్ మరియు గ్రామస్తులు ఈదూల మస్తాన్ యాదవ్ , కంచర్ల అశ్విన్ రెడ్డి , వల్లపు స్వామి యాదవ్ , పన్నాల మహేందర్ రెడ్డి , పాటి సురేందర్ రెడ్డి , పన్నాల శేషివర్ధన్ రెడ్డి మరియు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బదులు తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్య

*చౌటుప్పల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త.*

నిర్మాణం కోసం చేసినప్పుడు తీర్చలేక పో వ్యక్తి ఇంట్లో ఎవరు లేరు వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మృతుని భార్య కొండ వనజాత, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంచరకుంట్ల కాలనిలో నివాసం ఉంటున్న కొండ శ్రీనివాస్(40) ఇంటి నిర్మాణానికి సంవత్సరం క్రింద హౌస్ లోన్ తో పాటు బయట కొంత అప్పు తీసుకున్నాడు. గత కొన్ని రోజులుగా బ్యాంక్ అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై, దిగాలిగా బాధపడుతూ ఉన్నాడు. దసరా పండుగకు అతని భార్య పిల్లలు ఊరు వెళ్లారు. అతని భార్య తిరిగి ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఆమె భర్త ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. మృతుని భార్య కొండ వనజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ ఐ అజయ్ భార్గవ్ తెలిపారు.

## సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్05(ప్రభాత వార్త)*



ఓం నమో భగవతే సూర్యనమఃఅఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి ఈరోజు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం అలంకరణ నిర్వహించడం జరిగింది మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి సౌర హోమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకురారపు రజిత జనార్ధన్ గణపురం నరేష్ యాదగిరి లక్ష్మయ్య అర్చకులు భీం పాండే అంకిత్ పాండే పాల్గొనడం జరిగింది

# బాకీ కార్డులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**భూపాలపల్లిరూరల్, అక్టోబర్05, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపిస్తూ మండలంలోని గోర్లవీడు గ్రామంలో బాకీ కార్డులను ఆ పార్టీకి చెందిన నాయకులు ఆదివారం ప్రజలకు పంచటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 13 హామీలను అమలు చేయకపోవటం వలన ప్రజలకు ఎంత బాకీ పడ్డారో వివరిస్తూ బాకీ కార్డులను పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు మండల రవీందర్‌రెడ్డి, మాజీ పీఏసిఎస్ చైర్మన్ మండల విద్యాసాగర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్, పీఏసిఎస్ డైరెక్టర్ కౌటం లక్ష్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, నాయకులు నలిమెల తిరుపతి, లక్కాకుల రాజయ్య, హత్కారి రాజు, ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విజేందర్ అకాల మరణం సిపిఐ కి తీరని లోటు

## సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్

**భూపాలపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మదిగాని విజయేందర్ అకాల మరణం సిపిఐ పార్టీ కి తీరని



లోటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ కొనియాడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ వెయ్యి క్వార్టర్స్ లో మధు గాని విజేందర్ కుటుంబాన్ని సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ముందుగా విజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజేందర్ అకాల మరణం పార్టీకి తీరని లోటని, గణపురం మండల కార్యదర్శిగా జిల్లా సమితి సభ్యునిగా సింగరేణి కార్మిక నాయకునిగా పార్టీకి అనేక సేవలందించిన విజేందర్ మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడే నాయకుడు విజేందర్ అకాల మరణం బాధాకరం అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు ఎల్ శంకర్, నూకల చంద్రమోళి తాళ్ల పోషం, నేరెళ్ల జోసఫ్, గణగల జోగేష్, ఎండి జాఫర్,పల్లె కృష్ణ , యాకుబ్ పాషా, ఎండి సాబీర్, గోనెల తిరుపతి, తదితరులు ఉన్నారు.

# కోనంపేట గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**మహాముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



కోణంపేట గ్రామ అభివృద్దే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నట్లు ఆదివారం ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా చిడం స్వరూప రమేష్. కోరండ్ల కిరణ్ రెడ్డి, చిడం సుధాకర్, గ్రామ అధ్యక్షులుగా చిడం వెంకటేష్ , ఇష్టం మురళీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిడం పైడి, సలహాదారులుగా మడప సమ్మయ్య, చిడం సమ్మయ్య, తడండ్ల కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీగా చాప రాజు, చిడం సత్యం, ఫైనాన్స్ సెక్రటరీగా చిడం అశోక్లనుఎన్నుకున్నట్లుగా కోనంపేట గ్రామ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు చిడం రమేష్ స్వరూపలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ..గ్రామంలో ఉన్న సమస్యలను కమిటీ ద్వారా చర్చించుకుని గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి నడుంబిగించాలని, యువకులు, మేధావులు గ్రామ అభివృద్ధి పథంలో ముందుండాలని కోరారు.

# బలీమ్ కుటుంబానికి బాల్యమిత్రుల భరోసా

## కుటంబానికి తోడుగా ఉంటామని హామీ

**మహాదేవపూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని హరిత హోటల్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన సయ్యద్ బలీమ్ కుటుంబానికి 2008, 2009 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి బాల్యమిత్రులు రేవెల్లి నాగరాజు, సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో వారి స్నేహితులు నాగుల సంతోష్, కంకణాల నాగరాజు, శ్రీనాథ్, కావేరి శేఖర్, అనిల్ ల సహకారంతో బలీమ్ కుటుంబ సభ్యులకు రూ.8000/ ఆర్థిక సహాయం వారి తండ్రి వజీర్ కు అందజేశారు. బలీమ్ జ్ఞాపకాలను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వారి కుటుంబానికి ఎలాంటి ఆపద, అనారోగ్య సమస్యలు ఎదురైన బలిమ్ బాల్య స్నేహితులుగా వారికి అండగా మేము ఎప్పుడు తోడుగా నిలుస్తామని తెలిపారు.



# విద్యుత్ షాక్ కు గురై గేదె మృతి

**కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన నాగుల రాజయ్య అనే రైతుకి చెందిన గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. మేత కోసం చుట్టు పక్క పరిసర ప్రాంతానికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపాడు. నిరుపేద అయిన తనకు గేదె ఇచ్చే పాలతో జీవనోపాధి పొందుతున్నానని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సదరు రైతు కోరుతున్నాడు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**నెక్కొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయదటనవ ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జునరెడ్డి ఆదివారం ఒక ప్రకటణ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి వరంగల్ ఉమ్మడి జిల్లాలో 32 స్కూల్స్, 3500 మంది విద్యార్థులకు ఎలాంటి స్కాలర్షిప్ మంజూరు చేయకున్నా విద్యార్థినీ విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా అనేక రకాల అప్పులు చేస్తూ, బ్యాంకులలో బంగారం తాకట్టు పెట్టి భవన అద్దెలు కట్టుకుంటూ విద్య, వసతి,భోజనము, విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా బట్టలు, పుస్తకాలు వివిధ స్టేషనరీ సంబంధించినటువంటి, సామాగ్రి అందించడం జరిగిందన్నారు. ఇంతవరకు అనేక ఆర్థిక ఇబ్బందులతో నడిపించడం జరుగుతుందన్నారు. ఈ స్కాలర్షిప్స్ మంజూరు కాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులని భరించలేక ఒకరిద్దరూ కరస్పాండెంట్లు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, భవన అద్దెలు చెల్లి చెల్లించకపోవడం వలన భవన యజమానులు పాఠశాలకు తాళాలు వేయటం, ఇలా కొన్ని పాఠశాలలు మూతపడ్డాయన్నారు.ఈ విషయంపై అనేకసార్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, ఎస్సీ, ఎస్టీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి, అనేకసార్లు విన్నవించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లకు, డీటీడబ్ల్యూవో, డీఎస్‌డీవోలకు మా బాధలను విన్నవించుకోవడం జరిగిందన్నారు. అయినా కూడా మా సమస్యను ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదన్నారు. అందువలన మేము బీఏఎస్ విద్యార్థులకు సౌకర్యం కల్పించేటువంటి ఆర్థిక స్తోమత మా యందు ఇక లేదు అని అధికారులకు బిఎఎస్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు లెటర్ ల ద్వారా వాట్సాప్ మెసేజ్ ల ద్వారా దసరా సెలవులకు ముందే తెలియజేయడం జరిగిందన్నారు. కావున 06102025 నుండి బీఏఎస్ విద్యార్థిని విద్యార్థులను పాఠశాలకు అనుమతించడం లేదన్నారు.

# గణేష్ వర్తక సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

**చిట్యాల, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని గణేష్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రపు తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా తాటిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్ష లుగా ఖ్యాతం రాజు, మైదం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా చింతకింది శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా వీణవంక శ్రీదేవి, కోశాధికారిగా చిలగాని నాగరాజు, ఆడిట్ సభ్యులుగా శృంగారపు రంగాచారి, సామల రమేష్, కార్యవర్గ సభ్యులుగా వల్లాల ప్రవీణ్, పట్టెం రాజు, కుమ్మరి నరేష్, ఉయ్యాల రమేష్, చిలుముల రాజేందర్, ముఖ్య సలహాదారులుగా కొక్కుల రాములు, పాండ్రాల వీరస్వామి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం, సభ్యుల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని తెలిపారు.

# పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎంఎల్ఏ



**భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో స్టార్ పిల్లల ఆసుపత్రిని ఆదివారం స్థానిక ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా పూజ కార్యక్రమాల్లో పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించటం జరిగింది. ఈకార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, పిప్పాల రాజేందర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సైతం హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు కటకం జనార్ధన్, సెగ్గెం సిద్దూ, మాజీ కౌన్సిలర్ బద్ధి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ**

**రిటైర్డ్ ఎంప్లాయీస్ బకాయిల సాధన కమిటీ ఏర్పాటు**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం అడ్ హాక్ కమిటీ అధ్యక్షులు ఎస్. ధర్మేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో వక్తలు కడారి భోగేశ్వర్ , దేవదాసు,, గఫార్ మహబూబా అలీ చంద్రమౌళి మాట్లాడుతూ మార్చి 2025 నుండి సెప్టెంబర్ వరకు రిటైర్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలను 18 నెలలు గడిచిన చెల్లించకపోవడం దారుణమని, పెన్షనర్లను మానసికంగా వేధించడమేనని, తీవ్ర అనారోగ్యానికి గురి చేయడం ప్రభుత్వానికి సరియైనది కాదని వక్తలు డిమాండ్ చేశారు. మార్చి 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు పెన్షనర్లకు బకాయి పడ్డ పెండింగ్ బకాయిలన్నింటిని వెంటనే చెల్లించాలని వక్తలు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడంతో పిల్లల పెండ్లి చేయలేక, ఇల్లు కట్టుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక,బ్యాంకు ఈఎంఐ లు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురిఅవుతూ, ఆరోగ్యాన్ని బాగు చేసుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 25 మంది రిటైర్డ్ అయిన పెన్షనర్లు చనిపోవడం జరిగినది. కొంతమంది పెన్షనర్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు కొద్ది మందికి బకాయిలు చెల్లించారు. ఇంకా చాలామందికి చెల్లించాల్సి ఉన్నది. కోర్టుకు వెళ్ళని వారు వేల సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 10000 మంది రిటైర్డ్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వము గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కొంతమందికి బకాయిలను చెల్లించడం జరిగినది. 18 నెలల నుండి బకాయిలు చెల్లించలేని కారణంగా పెన్షనర్లు విసిగి, వేసారి చివరికి రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 70 మంది పెన్షనర్లు హాజరు అయ్యారు సమావేశం అనంతరం పూర్తిస్థాయిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు క్రింది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది గౌరవ అధ్యక్షులుగా శ్రీదర్ల అధ్యక్షులుసాధన సమితి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గౌరవ అధ్యక్షులుగా యం.చంద్రమౌళి, అధ్యక్షులుగా శ్రీదర్ల ధర్మేంద్ర, అసోసియేట్ అధ్యక్షులుగా అసోసియేట్ అధ్యక్షులుగా కందుకూరి దేవదాసు, ఎం.డి. మహబూబ్ అలీ, ప్రధాన కార్యదర్శిగా కడారి భోగేశ్వర్, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.డి. అబ్దుల్ గఫార్, ఎం. దామోదర్, ఉపాధ్యక్షులుగా సంకా బద్రి నారాయణ, ఎస్.గోవర్ధన్, పి.సంజీవరెడ్డి,లక్ష్మయ్య, కార్యదర్శులుగా ఎస్.విష్ణు వర్ధన్, పి.సోమయ్య, పి.రమణారెడ్డి, జి.కిషన్ నాయక్,దుర్గం రవి,ఇంద్రసేనా రెడ్డి, బి.అశోక్ కుమార్, ట్రెజర్ సూరం కుమార స్వామి, టి.రఘు వీర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు అకడమిక్ క్యాలెండర్లు

నడిగూడెం, అక్టోబర్ 5, (ప్రభాతవార్త):

ఈ విద్యా సంవత్సరానికి ఎస్ సి ఈ ఆర్ టి ప్రభుత్వ పాఠశాలలకు అకడమిక్ క్యాలెండర్లను అందజేసేలా విద్యాశాఖ నిర్ణయించింది. అందరికీ సమాచారం తెలిసేలా ఏ నెలలో ఎలాంటి కార్యక్రమా లు నిర్వహించాలి, పరీక్షల నిర్వహణ, సెలవులు, సమావేశాలు తదితర అంశాలను సదరు క్యాలెండర్లలో రూపొందించారు. విద్యార్థులకు పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి పూర్తి సమాచారం ఈ క్యాలెండర్లలో పొందుపరిచి అందుబాటులో ఉంచుతున్నారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

సంగెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలానికి చెందిన మంత్రి సీతక్క అనుచరుడు సదానందం గౌడ్ తండ్రి బొమ్మగాని రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా ఆదివారం రోజున జరిగిన దశదిన కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూర్య(సీతక్క) పాల్గొని స్వర్గస్తులైన రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించి వారి కుటుంబానికి మంత్రి సీతక్క తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిరుపేద కుటుంబానికి చెందిన సదానందం గౌడ్‌ను ఓదార్చుతూ తమకు అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆమె ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి సాంబయ్యగౌడ్, నాయకులు ఆగపాటి రాజ్‌కుమార్, మెట్టుపెల్లి రమేష్, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెట్టుపెల్లి ఏలియా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగెం మాజీ సర్పంచ్ గుండేటి ఎల్లయ్య, వీరితో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొదటి సారిగా సంగెం మండల కేంద్రానికి రావడంతో సీతక్కను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొద్ది సేపు నాయకులు, కార్యకర్తలతో ముచ్చటిస్తూ స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కోసం ప్రతి గ్రామ సర్పంచ్ ఎంపిటిసిలను, జడ్పిటీసీలను ఎలాంటి వర్గ విబేధాలు లేకుండా అందరి కలిసి సమైఖ్యతతో పనిచేస్తూ అత్యధిక స్థానాలను గెలిపించుకోవాలని, గెలిచే వారిని మాత్రమే పోటీలో నిలబెట్టాలని సూచనలు చేశారు.

## పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో స్టార్ పిల్లల ఆసుపత్రిని ఆదివారం స్థానిక ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా పూజ కార్యక్రమాల్లో పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించటం జరిగింది. ఈకార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, పిప్పాల రాజేందర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సైతం హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు కటకం జనార్ధన్, సెగ్గెం సిద్దు, మాజీ కౌన్సిలర్ బద్ది సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేరుకే కిరాణం.. అమ్మేది మద్యం..!

- **పల్లెల్లో జోరుగా బెల్ట్‌షాపుల దందా**
- **వైన్‌షాపులకు అనుబంధంగా అక్రమ సిట్టింగ్‌లు**
- **నిషేధం ఉన్నరోజుల్లో జోరుగా విక్రయాలు**
- **నిద్రావస్థలో ఆబ్కారీశాఖ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తాగేందుకు బుక్కెడు నీరులేని పల్లెలు ఉన్నాయి.... కానీ, మందు దొరకని పల్లెలు మాత్రం కనిపించడంలేదు..... పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. దీంతో పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి..... గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులుచేసి తాగడంతో కుటుంబాలు వీధి పాల వుతున్నాయి. జిల్లాకేంద్రంతో పాటు మండలకేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్‌షాపుల నుంచే వందలసంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్‌శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు, తండాల్లో బెల్ట్‌షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించవాల్సిన సంబంధిత శాఖఅధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయంఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్‌షాపులు పల్లెప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీశాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

**- వైన్ షాపులకు అనుబంధంగా...:**

మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్‌షాపుల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో వైన్‌షాపు పరిధిలో కనీసం 30చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయని సమాచారం. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్షాపుల నిర్వాహకులే ప్రోత్స హిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు.. ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారని, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శన మిస్తున్నాయి. బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా.. పట్టించుకునేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజే స్తున్నారు. బెల్టుషాపుల మధ్య పోటీ పెరగడంతో కష్టమర్లను ఆకర్షించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.

**-పేరుకే కిరాణా దుకాణం.. లోపల మద్యంవ్యాపారం...:**

అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారని సమాచారం. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్‌లో పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారని, వైన్‌షాప్‌ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారని, అన్ని మండలకేంద్రాలతో పాటు గ్రామాల్లో కొనసాగుతున్న బెల్టుషాపుల యజమానుల దగ్గర నుంచి ఎక్సైజ్ అధికారులు, డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఎక్కడ కూడా బెల్టుషాపును నిర్వహించకూడదు. అయితే ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నా, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నెలనెలా మామూళ్ల వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు కాకుండా గతంలో జిల్లాలో పోలీస్‌శాఖ ప్రతీగ్రామంలో ఎన్నిబెల్టు షాపులు ఉన్నాయో గుర్తించిందని, అయితే మండలాల్లో అధికారులు కూడా నెలవారీగా మామూళ్ళు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వ్యక్తం అవుతున్నాయి. స్వాతంత్ర్య, గణతంత్ర, గాంధీ జయంతి తదితర సెలవు రోజుల్లో ముందురోజే బెల్ట్ షాపుల నిర్వాహకులు ఆటోలలో లక్షల విలువ చేసే మద్యం స్టాక్ తీసుకునివచ్చి సెలవు దినాల్లో ఎలాంటి భక్తి, భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా సాగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవ హరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగు తున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వైన్స్, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే ప్రచారం కూడా జోరుగానే సాగుతోంది.

# గురువులేకుండా జ్ఞానంలేదు

## ....జ్ఞానం,సంస్కృతి ,సమాజ నిర్మాణం
## ...చరిత్రలో గురువు స్థానం
## ...డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం,ఆలోచనలు,రాజకీయ ప్రస్థానం
## ...ప్రపంచంలో ఉపాధ్యాయ దినోత్సవం
## ...ఉపాధ్యాయుల సాంస్కృతిక ప్రాధాన్యత
## ..స్ఫూర్తిదాయకమైన గురువులు

గట్టుప్పల్,5అక్టోబర్,(ప్రభాతవార్త):

భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానముంది.తల్లిదండ్రుల తరువాత మన జీవితాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడు.ఆయన చూపే మార్గమే మన భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుంది.అందుకే ప్రతిసంవత్సరం సెప్టెంబర్ 5న భారతదేశంలో ఉపాధ్యాయదినోత్సవంను ఘనంగా జరుపుకుంటాం. ఇదికేవలం పండుగ మాత్రమేకాదు.మనకు మార్గదర్శకులైన గురువులపట్ల కృతజ్ఞతను తెలుపుకునే రోజు.

చరిత్రలో గురుస్థానం: భారతీయ సంస్కృతిలో గురువు అనేపదం చాలా పవిత్రమైనది. వేదకాలంలో విద్యార్థులు గురువులవద్ద గురుకులంలో విద్యనేర్చేవారు.ఆచార్యుని అనుమతి లేకుండా ఏ పాఠంకూడా ముందుకు సాగేదికాదు.మహాభారతంలో ద్రోణాచార్యుచడు,కృష్ణుడు,రామాయణంలో వశిష్టుడు,విశ్వామిత్రుడు విద్యార్థులకు వద్యా మార్గదర్శకులయ్యారు. గురుర్ బ్రహ్మ,గురుర్ విష్ణు,గురుదేవో మహేశ్వర అనే శ్లోకం గురువుస్థానం ఎంత ఉన్నతమో తెలియజేస్తుంది.

డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం,ఆలోచనలు: డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచార్య దినోత్సవానికి మూలస్తంభం.భారతదేశ చరిత్రలో విద్య,తాత్విక ఆలోచన,రాజకీయ మేళవింపుకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు.ఉపాధ్యాయ దినోత్సవానికి ప్రతీకగా నిలిచిన ఈ మహామహుడు తూర్పు,పడమర తత్వ శాస్త్రాలను సమన్వయం చేసి మానవాళికి విద్య విలువను



చాటారు.1878 సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుత్తణి సమీపంలోని చిన్న గ్రామంలో జన్మించిన రాధాకృష్ణ చిన్ననాటినుంచే మేధస్సుతో,జ్ఞానపిపాసతో కీర్తిగడించారు. మద్రాస్ క్రిస్టియన్ కాలేజీనుంచి తత్వశాస్త్రంలో ఉన్నత విద్యను పూర్తి చేసిన ఆయన తక్కువ వయసులోనే ఆచార్యుడిగా గుర్తింపు పొందారు.తత్వవేత్తగా,విద్యావేత్తగా,ఆలోచనాపరుడుగా రాధాకృష్ణకు అంతర్జాతీయస్థాయిలో గౌరవం లభించింది.

రాజకీయ ప్రస్థానం: విద్యావేత్తగానే కాకుండా రాధాకృష్ణ రాజకీయ రంగంలో కూడా వెలుగొందారు.1949నుంచి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగా సేవలు అందించారు.ఆపై 1952నుండి 1962వరకు భారతదేశ ఉపరాష్ట్రపతిగా,1962 నుండి 1967 వరకు దేశ రెండవ రాష్ట్రపతిగా ఉన్నారు.ఆయన రాజనీతిజ్ఞత,జ్ఞాన ప్రతిభ వల్లే దేశానికి అంతర్జాతీయ వేదికలపై గౌరవం లభించింది.గురువులేకుండా జ్ఞానంలేదు,

జ్ఞానం లేకుండా సమాజం లేదు.. అన్న వాక్యం



ఆయన ఆలోచనలకు ప్రతిబింబం. విద్యార్థులకు నిజమైనవిద్యావిలువలను బోధించాలన్నదే ఆయన ప్రధాన సంకల్పం.రాధాకృష్ణ తాత్విక,విద్యా సేవలకుగాను 1954లో భారతరత్న పురస్కారాన్ని అందుకున్నారు.ఆయన గ్రంథాలు ఇండియన్ ఫిలాసఫీ,ది హిందూ వ్యూ ఆఫ్ లైఫ్ వంటి రచనలు ప్రపంచ వ్యాప్తంగా చదివి ప్రశంసలు అందుకున్నాయి.డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఒక సాధారణ వ్యక్తి కృషి,జ్ఞానం,నిజాయితీతో ఎంతటి శిఖరాలను అధిరోహించగలడో చూపిస్తుంది.విద్య, గురువుల గౌరవం,మానవతా విలువలపై ఆయన చూపిన దారి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే.ఆయన స్మృతిలో ప్రతి ఏడాది సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం,గురువుల గొప్పతనాన్ని గుర్తు చేసే ప్రత్యేకమైన సందర్భం.

నా పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడంకంటే,ఆ రోజు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటే నేను ఆనందిస్తాను అని చెప్పడం ఆయనలోని వినయం,గురుత్వానికి గల గౌరవాన్ని చూపిస్తుంది.

ఉపాధ్యాయ దినోత్సవం ప్రారంభం: 1962లో రాధాకృష్ణన్ రాష్ట్రపతి పదవిలో ఉండగా,ఆయన విద్యార్థులు,అభిమానులు ఆయన జన్మదినాన్ని జరుపుకోవాలని కోరారు.అప్పుడు ఆయన నన్ను గౌరవించాలనుకుంటే ఆ రోజు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోండి అన్నారు.అప్పటినుండి సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ప్రారంభం అయ్యింది.

ప్రపంచంలో ఉపాధ్యాయ దినోత్సవం: భారతదేశంలో 1962నుండి సెప్టెంబర్ 5న జరుపుకుంటూరు.యునెస్కో ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబర్ 5న జరుపుకుంటారు.వివిధ దేశాల్లోకూడా గురువులపట్ల గౌరవం తెలియజేసే ప్రత్యేకమైన రోజులు ఉంటాయి

ఉపాధ్యాయుల సాంస్కృతిక ప్రాధాన్యం: గురువు కేవలం విద్యనేకాదు,సంస్కృతిని, విలువల ను,సంప్రదాయాలను కూడా బోధిస్తాడు,తెలుగు సాహిత్యంలో గురుపూజ ప్రత్యేక స్థానం పొందింది.గురువులేకపోతే గతిలేదు అని వేమన చెప్పిన మాట శాశ్వతం. కవులు,తత్వవేత్తలు,జ్ఞానులు అందరూ గురువులపట్ల కృతజ్ఞత తెలుపుతూ తమ రచనల్లో నిలిపారు.

ఆధునిక యుగంలో ఉపాధ్యాయుల పాత్ర: నేడు విజ్ఞానం,సాంకేతికత,డిజిటల్ విద్య వేగంగా పెరుగుతున్నాయి.అయినప్పటికీ గురువు ఇచ్చే విలవల బోధన,ప్రేరణ,ఆత్మ విశ్వాసం ఎటువంటి యంత్రం ఇవ్వలేదు.గురువు సమాజ నిర్మాణంలో కీలకమైనపాత్ర పోషిస్తూ,విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నాడు.

### పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం:

ఈ రోజు పాఠశాలలు,కళాశాలల్లో ప్రత్యేక వేడుకలు జరుగుతాయి,విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరిస్తారు.కొన్నిచోట్ల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు బోధిస్తారు.ఇదివారికి గొప్ప అనుభవం ఇస్తుంది.వ్యాసరచన ప్రసంగపోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈరోజు జరుగుతాయి.

ఉపాధ్యాయ దినోత్సవం ఒక సాంస్కృతిక విశ్లేషణ: భారతీయ సంస్కృతిలో గురువు –శిష్య సంబంధం పవిత్రమైనది.ఈ పండుగ మనకు జ్ఞానాన్ని పంచడం,విలువలను నేర్పడం,

మానవత్వాన్ని పెంచడం గురువు కర్తవ్యమని గుర్తు చేస్తుంది.గురువుల గౌరవం లేకపోతే సమాజం అజ్ఞానాంధకారంలో మగ్గిపోతుంది.ఈరోజు ద్వారా విద్యార్థులు గురువుల ప్రాముఖ్యతను తిరిగి గుర్తిస్తారు.సమాజం ఉపాధ్యాయుల సేవలను కీర్తిస్తుంది.

స్ఫూర్తిదాయకమైన గురువులు: మన దేశ చరిత్రలో అనేకమంది గురువులు స్ఫూర్తిదాయకులు.



### చాణక్యుడు:చంద్రగుప్తుడిని సామ్రాజ్యాధిపతిగా తీర్చిదిద్దిన గురువు.

మదర్‌థెరిస్సా: బోధనేకాక సేవ ద్వారా గురుత్వాన్ని చూపించినవారు. ఏపిజె అబ్దుల్ కలాం: శాస్త్రవేత్త,ఉపాధ్యాయుడు,రాష్ట్రపతిగా కూడా గురువు అనే బిరుదును గర్వంగా మోసినవారు.

ఉపాధ్యాయులపట్ల మన బాధ్యత: గురువులను గౌరవించడం కేవలం ఆ రోజుకే పరిమితం కాకుండా జీవితాంతం ఉండాలి.సమాజం ఉపాధ్యాయులకు అవసరమైన గౌరవం,సదుపాయాలు ఇవ్వాలి.విద్యార్థులు తమ గురువుల ఆశిస్సులు పొందుతూ,వారిని ఆదర్శంగా తీసుకోవాలి.ఉపాధ్యా దినోత్సవం ఒక పండుగ మాత్రమేకాదు,ఇది సంస్కృతికి ప్రతిబింబం. కృతజ్ఞతకు సంకేతం,సమాజానికి మార్గదర్శక పండుగ.

---

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మాడుగులపల్లి, అక్టోబర్ 05(ప్రభాత వార్త)

స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను, ప్రజలకు వివరించాలని, అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని ఆదివారం ఇందుగుల వివిఎన్ గార్డెన్ లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. మరో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ,నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని ఈ సందర్భంగా కోరార ు.ఇట్టికార్యక్రమంలోబిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మోసిన్ అలీ, నవీన్ రెడ్డి, రాములు గౌడ్, పోకల రాజు ,శ్రీనివాస్ రెడ్డి ,పగిళ్ల సైదులు, నరేందర్ రెడ్డి ,మారు తివెంకటరెడ్డి,యాదగిరిరెడ్డి ,ఇంద్రారెడ్డి ,సతీష్ ,శ్రావణ్ రెడ్డి కోటిరెడ్డి, వెంకటాచారి ,అఫ్జల్, వివిఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమం కొరకు పాటుపడిన కాకా

మిర్యాలగూడ. అక్టోబర్ 5 (ప్రభాతవార్త):



కార్మికుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా వారి జీవితాల్లో వెలుగు నింపిన మహా మనిషి వెంకటస్వామి ( కాకా) అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. కేంద్ర మాజీ మంత్రి కార్మిక నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు కార్మికుల బాగు కొరకు నిత్యం పోరాడిన మహామనిషి అన్నారు. వారి కొరకు ప్రత్యేకమైన బస్తీలు నిర్మించడంతో పాటు ఎన్నో కార్మిక ఉద్యమాలు చేపట్టి వారి హక్కుల కోసం పోరాడిన మహనేత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,వివిధ సంఘాల నాయకులు కోడి రెక్క శౌరి,కోడి రెక్క రాజేందర్, నాగయ్య, జోజి, డాక్టర్ రాజు. వసుకుల మట్టయ్య, ఇంద్ర కుమార్, మాజీ ఎంపీటీసీ లావుడి అరుణబలరాం నాయక్, మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.